304202

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

సోమవారం
బుధవారం
24—10—'73

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం: 60
సంచిక: 197
పుటలు 6 వెల: 16 పైసలు
(విమానంద్వారా 21 పైసలు)

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO





పోరు విరమణను ఉల్లంఘించి తిరిగి ఈజిప్టు ఇస్రాయెల్ యుద్ధం

ఈజిప్టు యుద్ధం మానలేదనీ ఇస్రాయెల్, ఇస్రాయెలే యుద్ధం విరమించ లేదని ఈజిప్టు పరస్పరం ఆరోపణలు చేస్తూ, మంగళవారం ఉదయం తిరిగి తమ సేనలకు పోరు సాగించవలసిందిగా ఉత్తరువులు చేశాయి.

ఈరీత్యా ఇటు సూయజ్‌కు ఆటూ ఇటూనూ, సిరియా రంగం లోనూకూడా యుద్ధం మహోధృతంగా సాగుతూనే వుంది.

కైరో, అక్టోబరు 23: యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఇస్రాయెల్ అతిక్రమించటంవల్ల, ఈజిప్టు సాయుధ బలాలు పోరాటం తిరిగి ప్రారంభించవలసి వచ్చిందని ఈజిప్టు తెలియజేసింది.

కైరో రేడియో ఒక ప్రకటన చేస్తూ, ఇస్రాయిలీల బల ప్రయోగానికి బల ప్రయోగంతో ఈజిప్షియన్ బలాలు జవాబు చెప్పక తప్పలేదని పేర్కొన్నది.

యుద్ధ విరమణ తీర్మానాన్ని ఈజిప్టు బలాలు 'అదేవనిగా ఎడతెరిపి లేకుండా' ఉల్లంఘిస్తున్నందువల్ల, కైరోపై యుద్ధం తిరిగి ప్రారంభించవలసినదిగా ఇస్రాయెల్ నేడు ఉత్తరువు చేసింది.

అంతకుముందు ఇస్రాయెలీ సైనిక ప్రతినిధి ఒకరు, మాట్లాడుతూ, నేటి ఉదయం సూయజ కాలువ పడమటిగట్టు ప్రాంతంలోని ఇస్రాయెలీ సైన్యాలపై ఈజిప్టు బలాలు భారీ ఎత్తున కాల్పులు ప్రారంభించాయని ఆరోపించారు.

రాత్రంతా ఉభయ పక్షాలు ఈజిప్టు రంగంలో అనేకసార్లు యుద్ధానికి దిగినట్లు ఆ ప్రతినిధి తెలిపినమీదట, కాలువ మధ్య రంగంలో కాల్పులను గురించిన ఇస్రాయెలీ వార్త అందింది.

అయితే ఈజిప్షియన్ అగ్రశ్రేణి పాడుగునా కాల్పులు కొనసాగుతున్నట్లు, ఇస్రాయెలీ ప్రతినిధి చేసిన ప్రకటనను, ఈజిప్టు ఖండించింది. రాత్రి అమల్లోకి వచ్చిన యుద్ధ విరమణల ఒప్పందాన్ని భగ్నం చేయటానికి ఇస్రాయెల్ ఒక సాకుకోసం చూస్తున్నదని ఈజిప్టు సైనిక ప్రతినిధి అన్నారు.

ఈజిప్టు యుద్ధశాఖమంత్రి, పదాతి బలాధిపతి జనరల్ అహ్మద్ ఇస్మాయిల్ ఈజిప్టు సైన్యాలను ఉద్దేశించి మెలకువగా వుండవలసినదిగా హెచ్చరించారు. శత్రువు పోరాటం ఎప్పుడు ప్రారంభిస్తే అప్పుడు వెంటనే యుద్ధం ప్రారంభించటానికి ఆయత్తంగా ఉండాలన్నారు.

సిరియా సైనిక ప్రతినిధి డమాస్కస్‌లో రాత్రి ఒక ప్రకటన చేస్తూ ఇస్రాయెల్ సైన్యాలు, గోలాన్‌మిట్టలలోని హెర్మాన్ శిఖరపు ప్రాంతంలోవున్న అనేక గ్రామాలపై దాడి జరిపాయని వెల్లడించారు.

హెర్మాన్ శిఖరం సానువులలో వున్న అర్మాన్ తదితర పరిసర గ్రామాలు శతఘ్ని, విమాన బలాల దాడులకు గురి అయినాయని సిరియా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

గోలాన్‌మిట్టలలోని అత్యున్నతమైన కీలక ప్రాయమైన హెర్మాన్ శిఖరం సిరియా ఇస్రాయిలీల బలాలమధ్య భీకర పోరాటానికి రంగంగా వుంటూ వచ్చింది. సిరియా లెబనాన్ సరిహద్దుల్లో యీ శిఖరం వుంది.

దూరంలో జరుగుతున్న శతఘ్ని కాల్పుల మోతలు సిరియా రాజధాని నగరంలో గూడా వినవచ్చాయి.

గోలాన్ మిట్టల రంగంలోని హెర్మాన్ శిఖరంపై నిన్న కొత్తగా చెలరేగిన పోరాటంలో ఇస్రాయెల్ భారీ నష్టాలకు గురి అయినట్లు సిరియా తెలిపింది.

ఈ పోరాటంలో రెండు హెలికాప్టర్లతో సహా ఆరు ఇస్రాయెలీ విమానాలు కూల్చివేయబడ్డాయనీ, పందలాది సైనికులు నిహతులు కావటము, గాయపడటము జరిగిందని సైనిక ప్రతినిధి ఒకరు డమాస్కస్‌లో చెప్పారు.

సిరియారంగంలోవున్న సౌదీ అరేబియా సైన్యం, సిరియా సేనలతో కలిసి, ఉత్తర రంగంలో టాల్‌మల్కీవద్దగల ఇస్రాయెలీ స్థావరాలపై నిన్న ఎనిమిది గంటలసేపు యుద్ధం చేశాయి.

ఇస్రాయెలీ కాల్పుల ఫలితంగా దక్షిణ లెబనాన్ గ్రామాలలోని అనేక యిళ్లు నిన్న ధ్వంసం చేయబడ్డాయని అభిజ్ఞ వర్గాలవారు తెలియజేశారు.

ఈజిప్టు సైన్యాలకు సప్లయిమార్గాల విచ్ఛిన్నం

పురోగమిస్తున్న ఇస్రాయెలీ పదాతులు శకటపు దళాలు సూయజు కాలువ పడమటి గట్టు ప్రాంతంలోని ఈజిప్టు బలాల వెనుక భాగంలోవున్న సైన్యాలకు కీలక ప్రాయమైన సరఫరా మార్గాలను విచ్ఛిన్నం చేసినట్లు ఇస్రాయెలీ ఉన్నతాధికారులు నేడు తెలియజేశారు.



బలాన్ని సమీకరించుకొనటానికి 26-న శ్రీ పి. వి. వర్గస్థుల సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 23: రాష్ట్ర శాసనసభా కాంగ్రెసు పక్షం నాయకుని ఎన్నిక వ్యవహారంలో తమ బలాన్ని సమీకరించుకోవడానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వర్గానికి చెందిన శాసనసభా, శాసనమండలి సభ్యుల సమావేశం ఈ నెల 26 వ తేదీన ఇక్కడ జరుగగలదని రూఢిగా తెలుస్తున్నది.

ఢిల్లీలో గత నాలుగు రోజులు రాష్ట్ర నాయకుల జరిపిన చర్చలు, ఆరు సూత్రాల పథకము వివరణకు మాత్రమే పరిమితమైనట్లు, నాయకుని ఎన్నిక గూర్చి స్థూలంగా ఎటువంటి చర్చలు జరుగలేదని తెలుస్తోంది. నాయకుని వ్యవహారంగూర్చి ప్రస్తుత ఢిల్లీ పర్యటనలోనే తేలే అవకాశం లేదని చెబుతున్నారు. అందువల్ల రాష్ట్ర నాయకులు మరోసారి, బహుశా నెలాఖరులోగాని నవంబరు మొదటివారంలో గాని తిరిగి ఢిల్లీ వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

రాష్ట్ర మంత్రివర్గానికి ఎవరు నాయకులుగా వుండాలి అనే విషయమై, ఢిల్లీలో ఇంతవరకు ఇదమిత్థముగా ఎట్టి నిర్ణయం జరగక పోయినా ముఖ్యమంత్రి పదవిని ఆకాంక్షిస్తున్న నాయకులు తమ బలాన్ని కేంద్రనాయకత్వం ముందు ప్రదర్శించడానికి సన్నాహాలలో వున్నట్లు తెలుస్తున్నది.

ఆరు సూత్రాల పథకంపై వివరణలను, ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి ఉపసంఘం ఆమోదించింది. సంతకాలు చేయడంతో కార్యాచరణ సమితి కార్యకలాపాలు నిన్న రాత్రితో అంతమయ్యాయి. ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి ఇక రద్దు అయినట్లే భావించవచ్చునని రాజకీయ వర్గాలవారు చెబుతున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రేపుగాని, లేదా ఎల్లుండిగాని ఢిల్లీనుండి ఇక్కడికి తిరిగివస్తున్నారు. జిల్లాలలోని తన అనచరులందరినీ ఈ నెల 26 వ తేదీకి హైదరాబాద్ వచ్చేటు చూడవలసిందిగా ఆయన ఇక్కడ వున్న తమ సన్నిహితులకు వర్తమానం పంపినట్లు తెలుస్తోంది. ఆయన సన్నిహితులు అప్పుడే జిల్లాలలోని తమ మద్దతుదారులకు కబురు పంపుతున్నారు.

ఆరుసూత్రాల పథకాన్ని లాంఛనంగా ఆమోదించి, శాసనసభవక్ష నాయకుని ఎన్నుకొనడానికి శాసనసభ కాంగ్రెసు పక్షసభ ఈ నెలాఖరులో సమావేశం కాగలదని భావించబడుతోంది.

యువజన కాంగ్రెస్ నాయకుల ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 23: హరిజన లేక ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి నెవరినైనా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నిక చెయ్యాలని నేడొక పత్రికా ప్రకటన ద్వారా నలుగురు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గాన్ని అర్థించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ పేరును వారు సూచించారు.

ఈ విధంగా సూచిస్తూ, ఎనిమిదిమంది శాసన సభ్యులు ఇటీవల చేసిన ఒక ప్రకటన పట్ల హర్షం తెలుపుతూ, రాష్ట్ర నాయకత్వంకోసం ప్రస్తుతం పరిశీలనలో ఉన్నట్లుగా చెప్పబడుతున్న నాయకులు ఇదివరలో ఏదో ఒక హోదాలో ఉన్నవారేననీ, పాలనానిర్వహణలో అప్పుడు వారెంత విఫలులైనారో ప్రజలు ఇంకా మరువలేదనీ ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి శ్రీ ఎస్. పి. వి. రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. బాల కిషన్, హైదరాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. ఎల్. పాయిలు, హైదరాబాదు నగర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. సత్యనారాయణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర నాయకత్వం విషయంలో హరిజనుడయిన ప్రముఖ తెలంగాణా కాంగ్రెస్ వాది, మాజీ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ పేరు పరిశీలించాలని అధిష్ఠాన వర్గానికి సూచించారు.

ఆరు సూత్రాల పథకానికి కేంద్ర నాయకుల వివరణలు: ఆంధ్ర తెలంగాణా కాంగ్రెస్ నాయకుల ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 23: ఆరుసూత్రాల పథకానికి సంబంధించి ఇవ్వబడిన వివరాలను ఆంధ్ర, తెలంగాణా ఉభయప్రాంతాల నాయకులూ ఆమోదించారు. దీనితో ఈ పథకానికి లాంఛనంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ పక్షం మోదాన్నికూడా పొందేనిమిత్తం హైదరాబాదులో ఈనెల 28 తరువాత కాంగ్రెస్ శాసనసభాపక్షం సమావేశం జరుగనున్నట్లు తెలుస్తోంది.

పథకానికి సంబంధించి ఇప్పుడు ఇవ్వబడిన వివరాలను ఆమోదించవలసినదిగా ప్రజలను కోరుతూ 45 మంది తెలంగాణ కాంగ్రెస్ నాయకులు సంతకాలుచేసి ఒక ప్రకటనను ఇక్కడ విడుదల చేశారు. వీరిలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య, మాజీమంత్రులు సర్వశ్రీ పి. టసిరెడ్డి, వి. కృష్ణమూర్తి నాయుడు, బి. వెంగళరావు, ఎన్. రామచంద్రారెడ్డి, జె. చొక్కారావు, జి. రాజారాంలు వున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా ఈ వివరణలకు తమ సమ్మతిని తెలిపారు.

ఇప్పుడు ఇవ్వబడిన వివరణలలో ముఖ్యమైనది స్థానికులకు ఇచ్చే ప్రాధాన్యం ఏ సందర్భంలోనూ నూటికి నూరుపాళ్ళుగా వుండరాదన్నది. 4 వ తరగతి ఉద్యోగాలకు 80 శాతంగానూ, ఇతర నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలకు 70 శాతం, గెజిటెడ్ ఉద్యోగాలకు 80 శాతం మాత్రమే వుండాలని ఈ వివరణలలో తెలుపబడింది. అయితే స్థానిక అనే పదానికి నిర్వచనం ఏమిటో, ఎన్ని సంవత్సరాల నివాసార్హత, విద్యాభ్యాసం దీనికి అవసరమో ఇంకా నిర్ణయం కాలేదు. ఒక స్థలంలో నివాసం గాని, స్థానిక విద్యాసంస్థలో విద్యాభ్యాసంగానీ తగు పరిమాణంలో వుండాలని, ఇది కేవలం నామమాత్రంగానో, లేదా మరీ దీర్ఘకాలంగానో వుండరాదని మాత్రమే ఇందులో తెలుపబడింది. దీని బట్టి, ఇప్పుడు ముల్కీనిబంధనలు అనవసరమైనందువల్ల 'స్థానికులకు ప్రాధాన్యం ఇచ్చే' సూత్రం మొత్తం మారిపోయిందని తెలంగాణా ప్రజలకు నచ్చచెప్పేందుకు గాను అక్కడి నాయకులకు కొంత వ్యవధి ఇవ్వడానికి నిర్ణయింపబడినట్లు బోధపడుతోంది.

నాయకులంతా షట్సూత్ర పథకానికి ఆమోదాన్ని తెలిపిన అనంతరం కేంద్ర దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, నాయకులు ఒకరితో ఒకరు సహకరించడానికి ముందుకు రావడం తమకు సంతృప్తిని కలిగించిందన్నారు.

కార్యాచరణ సమితి రద్దు

ఇప్పుడిక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి మూతబడుతుందా అని శ్రీ పంత్‌ను ప్రశ్నించగా ఇటీవల హైదరాబాదులో జరిగిన సమితి సమావేశంలో కూడా పథకం వివరాలపై నిర్ణయాన్ని తైలియజేయమని ఉపసంఘాన్ని కోరినట్లు లేదని ఆయన అన్నారు.

వేర్పాటు నాయకులుకూడా తామంతా పథకం వివరాలను ఆమోదించడంతో సమితి తట్టా బుట్టా సర్దేసినట్లే అంటున్నారు. అయితే తమ పేర్లుమాత్రం బయట పెట్టడానికి వారు ఒప్పుకోలేదు.

వేర్పాటు నాయకులంతా ఈ నెల 24 వ గాని 25 న గాని హైదరాబాదుకు తిరిగి చేరుకోవచ్చు. ఈ లోగా వారు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకోవాలని చూస్తున్నారు.

ఉద్యోగాలను రిక్రూట్ చేసుకునే సంస్థకు సంబంధించి, ఈ వివరాలతో కూడిన పథకంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ క్రింది ఉద్యోగాలు కమిషన్ క్రిందే కొనసాగవచ్చునని, కమిషన్ పరిధినించి మినహాయింపబడిన ఉద్యోగాలు మాత్రం నియామకాలకు ముందు జిల్లా, డివిజన్ సంఘాలను ఏర్పాటు చేయడం మంచిదని సూచించబడింది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో జరిపే అభివృద్ధి కార్యకలాపాలను సమన్వయపరచడానికిగాను రాష్ట్రస్థాయి ప్రణాళికా మండలి ఏర్పాటు చేయబడుతుంది. దానికి ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా వుంటారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను ఈ సంఘానికి 3 ఉప సంఘాలు ఉంటాయి. ఈ సంఘానికి ప్రభుత్వం మద్దతు లభించాలంటే దీనికి ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా వుండటగునా అనే విషయంపై పునరాలోచన జరగవచ్చు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను నానవమైన దృక్పథంతోనూ, ప్రణాళికా సంఘం సంప్రదింపులతోనూ గుర్తించడం జరుగుతుంది. ఈ కార్యక్రమ ప్రజా ప్రభుత్వం నిర్ణయానికే విడిచిపెట్టబడుతుంది. హైదరాబాదు నగర ప్రణాళికాభివృద్ధికి ఈ పథకం ప్రాముఖ్యాన్నిస్తున్నది. ఇందుకుగాను రాష్ట్రప్రభుత్వం నగర అభివృద్ధి సంస్థ నొకదానిని ఏర్పాటు చేసే విషయం ఆలోచించవచ్చునని ఈ పథకంలో తెలుపబడింది. పట్టణ అభివృద్ధి, గృహవసతి, నీటిసరఫరా, విద్యా వైద్యసౌకర్యాల విస్తరణలకు సంబంధించిన పథకాలన్నీ రాష్ట్ర ప్రణాళిక క్రిందికేవస్తాయి. ఈపథకాలను కేంద్రం మంచి ప్రత్యేక సహాయంకూడా లభించగలదు.

4 వ తరగతి ఉద్యోగాలు, ఎల్. డి. సి. ఉద్యోగాలు, జిల్లా కార్యాలయాలలో వీటికి సమానమైన ఉద్యోగులకు సంబంధించిన నియామకాలలో జిల్లా 'స్థానికప్రాంతం'గా పరిగణింపబడుతుంది. మిగిలిన తరగతి ఉద్యోగాలకుగాను ప్రక్కప్రక్కనగల కొన్ని జిల్లాలను కలిపి డివిజనను రూపొందించడం బాగుంటుందని, రాష్ట్రాన్ని ఆరు డివిజన్లుగా విభజించవచ్చునని, కంటోన్మెంట్‌తోసహా జంట నగరాలు ఒక ప్రత్యేక డివిజనుగా వుండవచ్చునని ఈ పథకంలో తెలుపబడింది.

ఇస్రాయెల్ నుంచి కిసింజర్ స్వదేశ ప్రయాణం

టెల్ అవీవ్, అక్టోబరు 23: అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్ ఇస్రాయెల్ ప్రధాని గోల్డామీర్‌తో మంతనాలు జరిపిన మీదట నిన్న లండన్ మీదుగా వాషింగ్టన్‌కు బయలు దేరారు.

కొద్ది గంటల సేపు మాత్రమే టెల్ అవీవ్‌లో గడిపిన డా. కిసింజర్ ఆయన కొరకు విమానాశ్రయంలో పడిగాపులు కాసిన పత్రికా విలేఖరులతో మాట్లాడటానికి నిరాకరించారు.

వినుగెత్తిన విలేఖరులు "మీరు చెప్పగలిగింది యేమైనా వుందా" అని ఎలుగెత్తి ప్రశ్నించగా "నేను యేమీ చెప్పను—నేను ఏమీ చెప్పలేను" అని ఆయన జవాబిచ్చారు.

డా. కిసింజర్ ఇస్రాయెల్ రక్షణ మంత్రి జనరల్ మోషెడయాన్‌తో కూడ సంప్రతింపులు జరిపారని అధికారులు వెల్లడించారు.

ఇదిలా వుండగా మధ్యప్రాచ్య వ్యవహారాలను గురించి సిరియాతో చర్చలు జరిపే నిమిత్తం రష్యా ప్రధాని కోసిగిన్ కైరో సందర్శించిన మీదట డమాస్కస్‌కు రాగలరనే వార్తలు ఆ పట్టణంలో వినవస్తున్నాయి.

ఈ వార్తలకు అధికారికమైన ధృవీకరణ ఏమీ లేకపోయినా, సిరియా ఉపప్రధాని, విదేశాంగ మంత్రీ అయిన అబ్దుల్ హలీం ఖద్దాం నిన్న రష్యారాయబారిని రెండు పర్యాయాలు కలుసుకున్నారు.

ఇస్రాయెల్‌కు ఆయుధాలు అమెరికా రక్షణ శాఖ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబరు 23: మధ్యప్రాచ్యంలో పాక్షిక యుద్ధ విరమణ ప్రకటించబడినా, ఇస్రాయెల్‌కు అమెరికా ఆయుధాల సరఫరాలు కొనసాగుతున్నాయని అమెరికా రక్షణశాఖ నిన్న ప్రకటించింది.

ఇస్రాయెల్‌కు విమానాల ద్వారా ఆయుధాల సరఫరాలను ఆపవలసిందిగా ఇంతవరకు రక్షణశాఖకు ఆదేశాలు అందలేదు. మాస్కో, టెల్‌అవీవ్‌ల నుండి శ్రీ కిసింజర్ ఏమి సాధించుకొని వస్తారో మేము చూడవలసి వున్నదని, రక్షణశాఖ కార్యాలయం ప్రతినిధి శ్రీ జెర్రీ ఫ్రీడ్‌హీమ్ చెప్పారు.

బ్రెజ్నెవ్ హామీపై పోరు విరమణకు సాదత్ సమ్మతి: కైరో ప్రకటన

కైరో, అక్టోబరు 23: రష్యా తనకు ఇచ్చిన హామీలు, అరబ్‌దళాల వీరోచిత చర్యవలన మధ్యప్రాచ్య పరిస్థితిలో వచ్చిన మార్పు ప్రాతిపదికగా మధ్యప్రాచ్య యుద్ధ విరమణను ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వర్ సాదత్ అంగీకరించారు.

ఈనెల 16 నుండి 19 వరకు యిక్కడ రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్‌తో తాను జరిపిన సంప్రతింపులు, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్ తనకు యిచ్చిన హామీలతో సహా చాలా విషయాలను పరిశీలించిన తరువాతే శ్రీ సాదత్ భద్రతామండలి ప్రతిపాదించిన యుద్ధ విరమణను అంగీకరించినట్లు విన్న యిక్కడ జారీచేయబడిన అధికార ప్రకటనలో విశదం చేయబడినది.

మధ్యప్రాచ్య సంక్షోభం స్వరూప స్వభావాలను, పరిస్థితులను మార్చివేసే అరబ్‌దళాల వీరోచిత చర్యను గట్టిపునాదిగా శ్రీ సాదత్ భావించారని, యీ వీరోచిత చర్యను అరబ్ సాయుధ దళాలను యికముందు కూడా అమలు జరుపుతాయని ఆ ప్రకటనలో పేర్కొనబడినది.

అరబ్ దళాలు సాహసము ప్రదర్శించి, త్యాగాలుచేసి, మధ్యప్రాచ్య సంక్షోభంలో ఏర్పడివుండిన స్తబ్దతను పోగొట్టాయని, మధ్యప్రాచ్యం రాజకీయపటాన్ని మార్చాయని, ఇస్రాయెల్ 25 ఏండ్లుగా ప్రదర్శించిన అహంభావమును, అవివేకంతో కూడిన బల ప్రయోగ విధానమును అంతమొందించాయని కైరో ప్రకటన పేర్కొన్నది.

అరబ్ జాతి పట్టుదలను, అరబ్ ప్రజల జాగృతిని శ్రీ సాదత్ ప్రశంసించారు.

భద్రతామండలి తీర్మానాన్ని అంగీకరించడంలో శ్రీ సాదత్ ఈ నెల 16 న తాను చేసిన శాంతి ప్రతిపాదనను ప్రస్తావించారు. ఏ రాజకీయ చర్యకైనా, ఇస్రాయెలీ దళాలు పూర్తిగా ఉపసంహరించుకోబడటము నిర్వివాదమైన ప్రాతిపదిక కాగలదని ఆయన ప్రతిపాదన స్పష్టంచేసి వున్నది.

నిన్నటి భద్రతామండలి తీర్మానము—1967 నవంబరు 22 వ తేదీనాటి సమితి 242 వ తీర్మానమును పూర్తిగా అమలు జరుపాలని కోరుతున్నది. ఆక్రమిత భూభాగాలనుండి ఇస్రాయెల్ వైదొలగాలని 242 వ తీర్మానము కోరింది.

భద్రతామండలిలో జరిగిన చర్చలు, ముఖ్యంగా ఫ్రాన్సు, భారత్ చేసిన ప్రకటనలు—తీర్మానం అసలు అర్థాన్ని వివరించేందుకు చాలావరకు దోహదము చేశాయని కైరో ప్రకటన పేర్కొన్నది.

జోర్డాన్ ఆమోదం

భద్రతామండలిలో ప్రతిపాదించబడిన యుద్ధ విరమణ తీర్మానమును జోర్డాన్ అంగీకరించిందని నిన్న అమ్మాన్‌లో జోర్డాన్ ప్రధాని శ్రీ రిఫాయ్ ప్రకటించారు. అయితే, 1967 నవంబరులో సమితి ఆమోదించిన 242 వ తీర్మానము సమలు జరుపడం అవసరమని ఆయన పునరుద్ఘాటించారు.

యుద్ధంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహారు లర్పిస్తూ, సిరియాలోని జోర్డాన్ దళాలు సిరియన్ స్కంధావారం ఆధ్వర్యంలో తమ విధులను కొనసాగిస్తూ వుంటాయని, సిరియన్ స్కంధావారం తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి వుంటాయని ఆయన అన్నారు. శాంతి సాధనకు భద్రతామండలి తీర్మానము ప్రకారం అవసరమైనదంతా చేసేందుకు జోర్డాన్ సిద్ధమేనన్నారు.

శ్రీ దయాన్ వివరణ

టెల్అవీవ్, అక్టోబర్ 23: యుద్ధ విరమణ అమలులోకివస్తే, సూయజుకాల్వ పడమటి గట్టునవున్న తన సైన్యాలను ఇస్రాయెల్ పునర్వ్యవస్థీకరించుకుంటుందని ఇస్రాయెల్ రక్షణమంత్రి దయాన్ నిన్న విదేశీ విలేఖరులకు చెప్పారు. ఇస్రాయెల్‌దళాలు ఒక కొండపైన వున్నాయని, అక్కడినుంచిచూస్తే మైదాన ప్రాంతమంతా కనిపిస్తుందని, మళ్లీ యుద్ధం జరిగితే తమ దళాలు చాలా అనుకూలమైన పరిస్థితిలో వుంటాయని ఆయన ప్రకటించారు.

ఇస్రాయెల్ యుద్ధ విరమణను కోరలేదు. బలవంతం మీద అలాంటి విజ్ఞప్తి చేసే స్థితిలో లేదని శ్రీ దయాన్ వాక్కాక్కాణించారు.

ప్రస్తుత దశలో ఇరువర్గాల సైన్యాలను వేరుచేస్తూ యుద్ధ విరమణ శ్రేణులు గుర్తించే సమస్యే లేదు. శత్రువుపై విజయమే మాకు ముఖ్యమని ఆయన అన్నారు.

ఈజిప్టు ఇతర అరబ్ రాజ్యాల వకాల్తాపుచ్చుకుంటున్నదా?

పారిస్, అక్టోబరు 23: మధ్యప్రాచ్య వ్యవహారంలో ఈజిప్టు వైఖరి పూర్తిగా మారిన సూచనలు వ్యక్తమవుతున్నాయి. ఇంతవరకూ అరబ్ దేశాలన్నిటిపక్షాన మాట్లాడుతూ వచ్చిన ఈజిప్టు యిప్పుడు తనకు సంబంధించిన వ్యవహారాల విషయంలో మాత్రమే శ్రద్ధ వహిస్తున్నట్లు కనిపిస్తున్నది.

ఒక అమెరికన్ టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొన్న ఈజిప్టు విదేశాంగమంత్రి మహమ్మద్ హస్సన్ జయ్యత్ ప్రసంగమేయిందుకు నిదర్శనం.

ఇస్రాయెల్ ఆక్రమణలోని అరబ్ ప్రాంతాల విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు శ్రీ జయ్యత్ జోర్డాన్ నది పడమటిగట్టును గురించి గానీ, జెరూసలెంను గురించికానీ, గోలాన్ మిట్టలను గురించి గానీ ఒక్క పలుకైనా పలుకలేదు. అంటే ఇస్రాయెల్ ఆక్రమణలో వున్న ఆ ప్రాంతాలను తిరిగిపొందే వ్యవహారాన్ని ఈజిప్టు పూర్తిగా జోర్డాన్ సిరియాలకే వదలి వేసిందన్నమాట.

ఆక్రమిత ప్రాంతాలలో మిగిలిన వాటి వూసే ఎత్తుకోకపోయినా శ్రీ జయత్ ఈజిప్టు ప్రాంతం మాత్రం ఈజిప్టుకు కచ్చితంగా తిరిగి యివ్వబడాలని ఉద్ఘాటించారు. 1948కి ముందు ఈజిప్టు కూ బ్రిటిష్ పాలస్తీనాకూ మధ్యగల సరిహద్దు కేవల గల ప్రాంతం అంతా ఈజిప్టుదేనని ఆయన నిర్వచనం యిచ్చారు.

సైనాయ్ ద్వీపకల్పాన్ని నిస్సైన్యమండలం చేయాలనే ప్రతిపాదనపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా శ్రీ జయత్ ఆ వ్యవహారంపై ఈజిప్టు వైఖరిని ఇదమిద్ధంగా నిర్వచించటానికి నిరాకరించారు.

ఇస్రాయెల్‌కు న్యాయ శాస్త్రానుగుణమైన పూర్తి గుర్తింపు యివ్వటానికి కూడ ఈజిప్టు సిద్ధంగా వుందని ఆయన అన్నారు.

అంతేకాక సూయజు కాలువలో ఇస్రాయెల్ నౌకలతో సహా అన్ని దేశాల నౌకల రాకపోకలకూ ఈజిప్టు అనుమతించగలదనీ, సూయజు ద్వారా ప్రమాణం చేసేనౌకల స్వేచ్ఛకు భంగం రాకుండా చూసేందుకు ఒక అంతర్జాతీయ దళం అక్కడ వుండటాన్ని అనుమతించ టానికి సైతం ఈజిప్టు సిద్ధంగా వుందనీ ఆయన అన్నారు. ఇలా ఏర్పాటు చేయబడే అంతర్జాతీయ దళంలో అమెరికా పటాలాలు వున్నా తమకు అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు.

పోరాటం కొనసాగింపునకు పాలస్తీనా కమాండోల నిర్ణయం

బీరుట్, అక్టోబరు 23: ఇస్రాయెల్‌పై సాయుధ పోరాటాన్ని కొనసాగిస్తామని పాలస్తీనా కమాండోల ఉద్యమసంస్థవారు గత రాత్రి ప్రకటించారు.

మధ్యప్రాచ్య యుద్ధ విరమణతో తమకు సంబంధంలేదని పాలస్తీనా విమోచన సంస ప్రతినిధి శ్రీ అబూ ఖలీల్ నిన్న అర్ధరాత్రి ప్రకటించారు. పాలస్తీనా ప్రాంతం పూర్తి విమోచన తమ సంస లక్ష్యమని ఆయన అన్నారు.

యుద్ధ విరమణవలన తీవ్రపరిణామాలు వుంటాయని ఆయన అరబ్ ప్రజలను హెచ్చరించారు.

పాలస్తీనా విమోచన సంస్థ కార్యవర్గ సమావేశానంతరము శ్రీ అబూఖలీల్ పై ప్రకటన చేశారు.

కువైట్ విస్మయం

కువైట్, అక్టోబరు 23: ఐక్యరాజ్య సమితి చేసిన మధ్యప్రాచ్య యుద్ధ విరమణ తీర్మానంపట్ల కువైట్ తన విస్మయాన్ని వెల్లడించింది. అయితే ఉత్తర అరబ్ దేశాలు తీసుకునే నిర్ణయానికి కువైట్ కట్టుబడి వుంటుందని కువైట్ రక్షణమంత్రి నిన్న ప్రకటించారు.

ప్రస్తుత పరిస్థితులలో యుద్ధ విరమణ అమలు జరుపడం కష్టమని, యింతవరకు అరబ్బుల సైనిక పరిస్థితి ప్రశస్తంగా వుందని ఆయన అన్నారు.

లిబియన్ల వ్యతిరేకత

బీరుట్, అక్టోబరు 23: లిబియన్ ప్రదర్శకులు నిన్న ట్రిపోలీలో మధ్యప్రాచ్య యుద్ధ విరమణ వ్యతిరేక నినాదాలుచేస్తూ, అమెరికా రాయబారి కార్యాలయంపై రాళ్లు రువ్వారు.

ఇరాకీ వార్తాసంస పై విషయాన్ని తెలియజేసింది.

50 మంది లిబియన్ పోలీసులు, ప్రదర్శకులను అమెరికా రాయబారి కార్యాలయం దగ్గరకు పోకుండా నిరోధించారు. ఇస్రాయెల్‌కు అమెరికా సైనిక సహాయాన్ని, యుద్ధ విరమణ తీర్మానమును ప్రదర్శకులు ఖండించారు.

సిరియాకు భారత వైద్య బృందం

న్యూఢిల్లీ, అక్టోబరు 23: పదిమంది డాక్టర్లు, నలుగురు సాంకేతిక ఆపరేషన్ థియేటరు [illegible], పది టన్నుల ప్రాణరక్షణ మందులతో సహా ఎయిర్ ఇండియా ప్రత్యేక విమానంలో ఇవాళ ఉదయం డమాస్కస్‌కు బయలుదేరారు.

రాష్ట్ర స్వయంపాలన సాధిస్తాం: కరుణానిధి

ఉదకమండలం, అక్టోబరు 23: రాష్ట్రానికి స్వయం పాలనాధికారాన్ని సాధించి తీరుతామని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ము.క కరుణానిధి స్పష్టం చేశారు.

కూనూరులో నిన్నరాత్రి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ తాను మధ్య ఉత్తరప్రదేశ్ యాత్ర జరిపినప్పుడు, రాష్ట్రానికి స్వయం పాలనాధికారం కావాలన్న తమ ప్రతిపాదనకు బ్రహ్మాండమైన మద్దతు కనిపించిందని ఆయన చెప్పారు.

స్వయం పాలనాధికారం అన్నది స్వర్గీయ అన్నాదురై నిర్ణయించిన లక్ష్యమని, దీని అర్థం రాష్ట్రాలు చిన్న చిన్న విషయాలకు కూడా కేంద్రం మీద ఆధారపడకుండా నాటికి ఎక్కువ అధికారాలు కావాలి అని ఆయన వివరించారు.

ఇటీవల ధరల పెరుగుదలను నిరసనగా సంస్థాకాంగ్రెస్ చేసిన ఆందోళన గురించి ప్రస్తావిస్తూ, శ్రీ కామరాజు ఈ ఆందోళనను తమిళనాడులో మాత్రం జరుపడంలో అనుచిత్యాన్ని ఆయన ప్రశ్నించారు. మిగిలిన రాష్ట్రాలలో తమిళనాడులో కన్నా ఎక్కువగా ధరలు పెరిగాయని శ్రీ కామరాజు ఈ ఆందోళన దేశవ్యాప్తంగా జరిపి వుండాలనీ ఆయన అన్నారు. తమ పార్టీ అంటే వారికి వున్న ద్వేషం మూలంగానే రాష్ట్రంలో ఆందోళనలు జరిపారన్నారు.

మిగిలిన రాష్ట్రాలలో మద్యపానం నిల్లమళ్లే ప్రవహిస్తుండగా తమిళనాడులో మాత్రం మద్యపాన నిషేధం గురించి శ్రీ కామరాజు ఆందోళన జరుపడం తమకు విచారాన్ని కలిగిస్తోందన్నారు.

ఆ అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ [illegible] వెల్లడించినట్లుగా [illegible] మద్యపానం పూర్తిగా నిషేధింపబడ [illegible] ఆయన చెప్పారు. రాష్ట్రంలోని విదేశీయులకు మాత్రం పర్మిట్లు [illegible] భారతీయులు [illegible] పర్మిట్లు ఇవ్వబడిన [illegible] ఆయన తెలియజేశారు.

ప్రకటన

అక్టోబరు 25 వ తేదీ గురువారం 'ఆంధ్రపత్రిక' ఎక్కువ పేజీలతో వెలవడుతుంది. వెల 25 పైసలు. (విమానం ద్వారా 30 పైసలు). పాఠకులు, ఏజంట్లు గమనించగలరు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.



వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు



తోషిబా — 1974 వరకు క్రొత్త మోడల్ అధికశక్తిగలది - 3 బ్యాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్, 5 యేండ్ల హామీ—యిప్పుడు నెలకు రు. 5/—వంతున చెల్లించి పొందవచ్చును. అసలు ధర రు. 165/— వెంటనే ఆర్డరు చేయండి. వివరాల కొరకు ఇంగ్లీషులో వ్రాయండి.

VIJAY SALES (APM) Arjun Nagar, New Delhi-16.

మూలశంకకు

త్వరగా నమ్మకమైన

హెడన్సా

విలేపనముతో చికిత్సను పొందండి శస్త్రచికిత్స అవసరముండదు!

Sensons-2141.TEL

టెక్నికల్ విద్యుకేషన్

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే నడుపబడుచున్న 1. అగ్రికల్చర్, 2 డ్రాయింగ్ 3. టైప్‌రైటింగ్, 4. కటింగ్ అండ్ టైలరింగ్ లోయర్‌గ్రేడ్, హయ్యర్‌గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికెట్లకు తెలుగులో శిక్షణ 1, 2కోర్సులకు మూడునెలలు శిక్షణ. 3, 4కోర్సులకు రెండునెలలు శిక్షణ. శివ ఆరగతి పాస్, పి.యు.సి., ఎస్.ఎస్.ఎల్.సి. మెట్రిక్, ఇంటర్మీడియెట్, పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థిని, విద్యార్థుల వుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హాస్టలు కలదు. వయస్సుతో నిమిత్తము లేదు. ఈ కోర్సులు ప్యాసైనవారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటు లోను, పంచాయతి సమితులలోను క్రాఫ్ట్ టీచర్స్, సీఫ్టమెన్ మరియు డ్రాయింగ్ టీచర్లుగాను, కుట్టుపని ఉపాధ్యాయులుగను, టైపిస్టులుగను పనిచేసి నెలకు రు 150 నుండి 250 వరకు జీతం పొందవచ్చును. ఉద్యోగములు గ్యారంటీగా పొందవచ్చును. అవంతిపూర్, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్, వరంగల్, కడప, శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, కరీంనగర్, ఏలూరు, మహబూబ్‌నగర్ మొదలైన సెంటర్లలో పరీక్షలకు హాజరు కావచ్చును. పూర్తి వివరములకు, అప్లికేషనులకు రు. 1-50 ఎం. ఓ. చేసి పొందవచ్చును.

Principal, S. R. T. Institute, RAZOLE, E.G. Dt. A.P.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

సవరణ

తేది 13—10—73న విజయవాడ లోను, 14—10—73న మద్రాసులోను ఆంధ్రపత్రికలో ప్రకటించిన పబ్లిక్ నోట్ ఆఫీసర్స్—అకౌంట్సు టెస్టు పార్టు—1 పరీక్షా ఫలితములలో నెం. 1831 తర్వాత 1833 గాను, 3095 తర్వాత 3096 గాను సవరించుకొనగలరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వేలము నోటీసు

కడప అటవీశాఖకు చెందిన బీడీ ఆకులు, తాటిలుంజలు, తాటి పిండు ఆకులున్ను, మరియు మామిడిపండ్ల గుత్తలు (లీజులు) 1974 వ సంవత్సరమునకు గాను కడప జిల్లా అటవీశాఖాధికారి వారి కార్యాలయపు ఆవరణమునందు 1973 సంవత్సరము నవంబరునెల 16వ తారీఖున ఉదయం 11 గంటలకు కడపజిల్లా అటవీశాఖాధికారి వారిచేగాని, వారివల్ల నియమింప బడిన వారిచే గాని, బహిరంగముగా వేలము వేయబడును.

వేలము యొక్క షరత్తులను గూర్చి గాని వేలము వేయబడు గుత్తల (లీజుల) ను గూర్చి గాని పూర్తి వివరములు కడపజిల్లా అటవీశాఖాధికారి వారి కార్యాలయమునుండి తెలిసికొనవచ్చును.

తేది: 6.10.73 } (సం) యస్. లింగన్న, జిల్లా అటవీశాఖాధికారి, కడప.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సవరణ నోటీసు

నెం: 11422/D1/72/ తేదీ 9.10.73

చిట్ టెండరు నోటీసు నంబరు: 8/73—74 తేది 9—8—73 నకుగాను సవరణ.

పై సుదహరించిన టెండరు నోటీసులో కనపరచిన క్రింది పనికి టెండర్లు తీసికొన బడు గడువు తేది 16—10—73 నుండి 27—11—73 తేదికి పొడిగించడమైనది.

1. నెల్లూరు—కృష్ణాపట్నం రోడ్డులో మైలు 0/2 లెవల్ క్రాసింగు వద్ద, లోబ్రిడ్జి కట్టుట.

టెండరు షెడ్యూలు కొరకు ధరఖాస్తులు తేది 16—11—73 సాయంత్రము 5 గం. వరకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు 20—11—73 నుండి 22—11—73 వరకు ఆఫీసుపనివేళల కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

షరా:— ఇతర నిబంధనలలో ఏలాంటి మార్పులు లేవు.

(సం) సయ్యద్ ఖాదర్ షా మొహిద్దీన్, సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనులు, రహదార్లు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

ఎకరానికి 35 క్వింటాళ్ల దిగుబడి: ఆంధ్ర రైతు అద్భుత కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 23: హైదరాబాదు జిల్లా మేడ్చల్ పంచాయతి సమితిలోని సుటంకల్ గ్రామ వాస్తవ్యుడైన శ్రీ కర్నా లక్ష్మారెడ్డి మొదటి పంట (ఖరీఫ్)లో ఎకరానికి 3,532.5 కిలోలు (35 క్వింటాళ్ల కంటే ఎక్కువ) ధాన్యం పండించి, రికార్డు సృష్టించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జిల్లాలో నిర్వహించిన జాతీయ ప్రయోగాత్మక క్షేత్రాలలో ఒక దానిలో అక్టోబరు 20న జరిగిన కోతల ఉత్సవంలో శ్రీ కృష్ణారెడ్డి పండించిన పంట నమోదు అయినది. ఈయన 'రత్న' అనే అధిక దిగుబడి వరి వంగడాన్ని ఎన్నుకున్నారు.

ఈ ఉత్సవంలో సుటంకల్ గ్రామంలోని చుట్టుప్రక్కల రైతులు పాల్గొన్నారు. కొందరు రైతులు మెదక్ జిల్లాలోని నర్సాపూర్ పంచాయతి సమితి నుంచి కూడా వచ్చారు. పెక్కు అధికారులు కూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

రత్న వంగడానికి సగటున ఎకరానికి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, శ్రీకృష్ణారెడ్డి రెట్టింపు కన్నా ఎక్కువ దిగుబడిని సాధించారని వ్యవసాయదారుల శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ తెలిపారు.

''ఏక్ కువారీ, ఏక్ కువారా'' లో రాకేష్‌రోషన్, శివాచందావర్కర్

''ఏక్ కువారీ, ఏక్ కువారా''

దీపక్ అనే యువకుడు ఒక పల్లెటూరి యువతిని గుడిలో పెండ్లి చేసుకుంటాడు. కొంత కాలానికి ఆమె గర్భవతి అని తెలియగానే మౌనం చేసి బొంబాయి పారిపోతాడు. ఆ యువతి బొంబాయి చేరుకొని ఒక ఆసుపత్రిలో పండంటి పాపాయిని కని, మాటను కోల్పోతుంది. పాపాయితో నగరమంతా తిరుగుతూ దీపక్‌జాడ తెలుసుకొని పాపాయిని జనానికి కావలసినంత కాలక్షేపం కలుగుతుంది అనే సంగతిని నిరూపించే ఈ చిత్రంలో ''మై జాట్ కభీ బోల్‌నహీసకా'' అంటూ ప్రాన్, బేవకూఫ్‌గా రాజేంద్రనాథ్, పాపాయి మూలంగా కలుసుకొని ప్రేమలో పడిన యువతీ యువకులుగా శివా చందావర్కర్ రాకేష్‌రోషన్, పాపాయి తల్లిగా కుంకుమ తమ పాత్రలను సమర్థవంతంగా పోషించారు. ప్రకాష్ మెహ్రా దర్శకత్వం వహించారు. కళ్యాన్‌జీ ఆనంద్‌జీల సంగీత దర్శకత్వంలో ఆశా కిషోర్ పాడిన యుగళగీతం బావున్నది. ఆంధ్రలో రమా ఫిలింస్‌వారు విడుదలచేసిన ఈ చిత్రం విజయవాడ రాజకుమారిలో ప్రదర్శించబడుతోంది. —(వి.)

సినిమా

గురుదక్షిణ

దీపక్ భవనంలో విడిచివెళ్ళిపోతుంది. తాను అవివాహితుడనని అందరితో చెప్పుకుంటూ తన యజమాని కుమార్తెతో ప్రేమకలాపాలు సాగించిన దీపక్ ఆ పాపాయి తన సంతానమేనని తెలిసి కూడా పాపాయిని ఒక బుట్టలో పెట్టి తీసుకొనివెళ్లి టాక్సీలో వదిలివేస్తాడు. అక్కడ నుంచి ఆ పాపాయి ఎందరిచేతులో మారి అందర్నీ తికమక పెట్టేసి ఇబ్బందులో పడేస్తుంది. జె. జె. ఫిలిమ్స్‌వారి ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం ''ఏక్ కువారీ, ఏక్ కువారా''లో కథ ఇది. ప్రేక్షకులకు కడుపుబ్బ నవ్వించడానికి హాస్యనటులే వుండనవసరంలేదు, ఆయా సన్నివేశాలకు సర్రి కూర్చడంలో దర్శకుడు కాస్త తెలివితేటలు చూపిస్తే

సమాజంలో అవహేళనకు గురి అయిన విద్యావిహీనుడైన కిష్టయ్య అనే వ్యక్తి పట్టుదలతో విద్య నార్జిస్తాడు. అయితే తనకు చదువు చెప్పిన టీచరమ్మకు, తనకు అక్రమ సంబంధాన్ని ఆపాదించి అపవాదులు ప్రచారం చేసిన కొందరు కుత్సితుల జేష్ట్యలకి బలి అవుతాడు. ఈ అపవాదులకు గురి అయిన టీచరమ్మను ఆ కళంకం నుంచి తప్పించేందుకు, తాము నిర్దోషులని సమాజానికి తెలియజెప్పేందుకుగాను కిష్టయ్య తానుఆత్మార్పణ చేసుకొని, ఆ విధంగా టీచరమ్మకు గురుదక్షిణ చెల్లిస్తాడు.

శ్రీ విజయరాణి పిక్చర్స్‌వారి ''గురుదక్షిణ'' చిత్రంలో కిష్టయ్య పాత్రధారిగా శివాజీ గణేశన్ తన సహజసిద్ధమైన నటనా ప్రావీణ్యతను ప్రదర్శించాడు. ఇంకా జయలలిత, పద్మిని, నంబియార్ ప్రభృతులు నటించిన ఈ చిత్ర దర్శకుడు ఏ. పి. నాగరాజన్. పాటలు, మాటలు : శ్రీ జి. విజయా పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో విడుదలయింది.

—గ్భంది.

ఆంధ్ర బాలలకు న్యాపతి దంపతుల శ్లాఘనీయ సేవ

మద్రాసు, అక్టోబరు 23 : బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో శ్రీ న్యాపతి రాఘవరావు (రేడియో అన్నయ్య), శ్రీమతి న్యాపతి కామేశ్వరి చేసిన సేవలకు, నిన్న బాలానంద సంఘ రజతోత్సవ సభలో వక్తలు శ్లాఘించారు. బాలానంద సంఘ స్థాపకులైన శ్రీ రాఘవరావు దంపతులు ఈ రజతోత్సవ సభలో పాల్గొనేందుకు హైదరాబాదు నుండి ఇక్కడకు వచ్చారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. రామప్రసాదరావు సభకు ముఖ్యఅతిథిగా వచ్చేశారు.

ప్రారంభంలో కుమారి సి. శాంతి సభికులకు స్వాగతం చెప్పారు. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఎస్. ప్రసాద్ సంఘం నివేదిక సమర్పిస్తూ, బాలానంద సంఘంలో అనుబంధ సభ్యులుగా చేరవలసిందిగా సభికులకు విజ్ఞప్తి చేశారు. సంఘం భవనంలో ఒక రంగస్థలం నిర్మించటానికి ప్రయత్నిస్తున్నామని, 25 వేల రూపాయలు ఈ నిర్మాణానికి ఖర్చు అవుతుందని ఆయన తెల్పారు. సంఘం యొక్క ఈ కార్యక్రమానికి విరాళాలు ఇవ్వవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. జి. శర్మ వేదికపై నున్న ప్రముఖులను సభకు పరిచయం చేశారు. రజతోత్సవ సంచిక కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. రామబ్రహ్మం శ్రీ న్యాపతి రాఘవరావు, శ్రీమతి కామేశ్వరి కృషిని ప్రశంసిస్తూ ప్రసంగించారు. శ్రీ రామప్రసాదరావు, బాలానంద సంఘం లక్ష్యాలను, కార్యకలాపాలను అభినందించారు.

శ్రీ రాఘవరావు శ్రీమతి కామేశ్వరి తమ ప్రసంగాలలో తాము స్థాపించిన సంస్థ రజతోత్సవం జరుపుకొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఏడు మే నెల మొదటి వారంలో హైదరాబాదులో బాలల మహాసభ జరుపాలని తలపెట్టినట్లు శ్రీమతి కామేశ్వరి వెల్లడించారు. బాలానంద సంఘం వారిరువురినీ నూతన వస్త్రాలతో సత్కరించింది.

తర్వాత బాలానంద సంఘం బాలబాలికలచే వినోద కార్యక్రమాలు జరిగాయి. రజతోత్సవ సంచిక కొన్న వారిలో లక్కీ నెంబరు వచ్చిన వారికి శ్రీమతి కామేశ్వరి బహుమతులు పంచిపెట్టారు. ఏ. ఇ. ప్రకాశ్ వందన సమర్పణ చేశారు.

దక్షిణ రైల్వే కళామండలి దసరా-దీపావళి వేడుకలు

మద్రాస్, అక్టోబరు 23: స్థానిక దక్షిణ రైల్వే కళామండలి 'దసరా—దీపావళి' వేడుకలు నిన్న సాయంత్రం జరిపారు. దేవీపూజ, భగవద్గీత పారాయణలతో సభ ప్రారంభమైంది. మండలి అధ్యక్షుడు శ్రీ సదానందరావు స్వాగతం చెప్పారు.

శ్రీ వేదం రామశాస్త్రి అధ్యక్షత వహిస్తూ 'ఓంకారం యుక్తోయది భవతు' —అన్న ఆది శంకర భగవత్పాదుల వాక్యాన్ని విశదీకరిస్తూ దేవీ ప్రాదుర్భావాన్ని, ప్రాశస్త్యాన్ని తెల్పారు.

డి. జి. వైష్ణవ కాలేజీ అసిస్టెంటు ప్రొ. శ్రీ సి. జి. వాసుదేవన్ నవరాత్రులలో సరస్వతి, లక్ష్మి, దుర్గ—ఎట్లు అధిష్ఠాన దైవములైరో సోపపత్తికంగా విశదీకరించారు.

త్వరలో విశ్రాంతి తీసుకోబోతున్న దక్షిణ రైల్వే ఉద్యోగి—శ్రీ వరమని సూరిని ఈ మండలి తరఫున సన్మానించారు.

కార్యదర్శి శ్రీ ఇ. చంద్రభాను కృతజ్ఞతా వందనాలతో సభ ముగిసింది.

బొంబాయి, అక్టోబర్ 22

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ఒకటికి అమ్మకం, కొనుగోలు ధరలు ఇలా వుండగలవు :

రు. 10—70 రు. 10—40

'కోటికి కొకడుగా వుండే కళాకారుడు'

శ్రీ వేణుమాధవ్‌కి మద్రాసు సన్మానసభలో ప్రశంసలు

మద్రాసు, అక్టోబరు 23 : ధ్వన్యనుకరణ సమ్రాట్ శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ కళారంగంలో అడుగిడి పాతికేండ్లు, అయిన తరుణాన్ని పురస్కరించుకొని స్థానిక కళావాహిని వారు గత ఆదివారం ఆయనకు ఘనమైన సన్మానం చేశారు.

ఆబట్స్‌బరీలో జరిగిన సన్మానానికి శ్రీ విద్వాన్ విశ్వం అధ్యక్షత వహించారు. కళావాహిని అధ్యక్షుడు శ్రీ బి. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు ... శ్రీ జి. ఎల్. నారాయణ స్వాగతం చెప్పారు.

కళారూపాలలో శ్రీ వేణుమాధవ్ ఎంచుకొన్న ధ్వన్యనుకరణ అపురూపము — అత్యంత విశిష్టము, అతి కష్టసాధ్యము అయినదనీ, ఇట్టి కళాకారుడు కోటి కొకడుగాని లభించడనీ అధ్యక్షుడు, శ్రీయుతులు బి. ఎన్. రెడ్డి, వి. నాగయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, పద్మనాభం, రాజబాబు, ప్రశంసించారు. ఈ సభలో పాల్గొనవలసిన శ్రీ సుబ్బరామ మస్తీ చేసి ఆస్పత్రిలో చేరినందున హాజరు కాలేకపోయారు.

శ్రీ వేణు శ్రీమాధవ్ సమాధానమిస్తూ, తాను కళను ఆరాధించటం ఏ విధంగా మొదలుపెట్టిందీ వివరించి, తాను తొలుత అనుకరించింది శ్రీ నాగయ్య 'పోతన' చిత్రంలో పాడిన పద్యాలనూ, పాటలనూ అని చెప్పి, ఆయనను గురువుగా ఎంచుకొంటున్నానంటూ పాదాభివందనం చేశారు.

తర్వాత వేణుమాధవ్. శ్రీయుతులు ప్రయాగ నరసింహశాస్త్రి, రావి కొమేశ్వరరావు, రావి కొండలరావు, పద్మనాభం, రాజబాబు ధ్వన్యనుకరణలో రకరకాల బాణీలను ప్రదర్శించారు. శ్రీ పి. మోహన్‌రావు వందనాలతో కార్యక్రమం ముగిసింది.

ఆదోని వేరుశనగ, ప్రత్తి మార్కెట్

ఆదోని, అక్టోబర్ 22.

ఈ రోజు ఇక్కడి వేరుశనగ, ప్రత్తి మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి

వేరుశనగ నూనె	రు. 74—00
ఆ హవెర పిట్టు	రు. 9—00

విక్స్ పరిశోధన కనుగొన్నది మా ప్రధానమైన అన్ని దగ్గులు గొంతు బాధల నివారణ కోసం కొత్త విక్స్ ఫార్ములా 44 కఫ్ డిస్క్స్!



సూపర్ బజారు

నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్

టపాకాయలు మిక్కిలి తక్కువ ధరలకు లభిస్తాయి.

స్టాండర్డు, అనిల్, వృద్ధి

వంటి ప్రఖ్యాతిగల ఉత్పత్తుల నుండి పొందినవి.

మిక్కిలి నరసమైనవి మరియు శ్రేష్ఠమైనవి.

మీ దీపావళి అవసరములకు త్వరపడండి.

ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు యేకధాటిగా దీపావళి వరకు అమ్మకములు జరుపబడును. టపాకాయల విషయములో మీకు వివరములు యేమైనా కావలసి యున్నయెడల ఫోన్: 40195 ఎక్స్‌టెన్షన్: 5 వారితో సంప్రదించ గోరడమైనది.

Janata

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

APS RTC

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించినవానిని సప్లయి చేయుటకుగాను పర్చేస్ ఆఫీసరు (జనరల్) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్—500020 వారికి ఆ పనికి యెదుట తెలుపబడిన తేదిలోగా అందునట్లు సీలువేసిన టెండర్లు దాఖలు చేయగోరడమైనది.

పని వివరము	ముగింపు తేదీ
కుందులు (వివరములు షెడ్యూలు ప్రకారము వుండవలెను)	15—11—1973

(ఉత్పత్తిదారుల నుండియు లేక వారి అధికారము పొందిన ఏజెంట్ల, నుండి టెండర్లు కోరబడుచున్నవి.)

పూర్తి వివరములు గల ఖాళీ టెండరు ఫారములు (ఇతరులకు మార్చకూడదు) పొందగోరువారు, వాని పర్చేస్ ఆఫీసరు (జనరల్) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్—20 వారి నుండి, సెట్టు ఒకటికి రు. 5.— (అయిదు రూపాయలు మాత్రము) రొఖముగా లేక మనియార్డరుగా పంపి, పొందవచ్చును. టెండరు డాకుమెంట్లు పోస్టు ద్వారా పంపగోరునట్లయిన, అందుకై పోస్టల్ చార్జీల క్రింద అదనముగా రు. 1.50 పంపవలెను. అట్లు పంపని యెడల యీ కోరిక నిరాకరింపబడును. టెండర్లు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడునప్పుడు, అవి ధారపోయినా లేక అవి చేరుటలో ఆలస్యము జరిగినా యీ కార్పొరేషన్ యెట్టి బాధ్యత వహించదు.

టెండర్లు ఎర్నెస్టు మనీ డిపాజిట్ క్రింద రు. 2000/— (రెండు వేల రూపాయలు మాత్రము) రొఖము లేక మా చీఫ్ అకౌంట్సు ఆఫీసరు ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్ — 500020 వారికి చెల్లించబడునట్లు పొందిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవలెను. ఈ సొమ్ము తిరుగు జమ యివ్వబడును. ఈ సొమ్ము ప్రతి టెండరుతో కూడా జతపర్చి పంపవలెను. లేనప్పు యెడల టెండరు నిరాకరింపబడును. ఎర్నెస్టు మనీ డిపాజిట్ క్రింద చెక్కులు అంగీకరింపబడవు. టెండరు పైన కనుపటి కాలమునందు తెలుపబడిన తేదినాడు మధ్యాహ్నము 1 గంట వరకు అందుకొనబడి, అదే దినము మ. 2 గంటలకు తెరువబడును. టెండరర్లు గాని లేక వారి ప్రతినిధులు గాని టెండర్లు తెరువబడు వేళయందు హాజరు కావచ్చును. పైన తెలుపబడిన తేదీ మరియు వేళ దాటిన తరువాత అందుకొనబడిన టెండర్లు, మరియు డిపార్టుమెంటు వారి ఫారములో దాఖలు చేయని టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

ముషీరాబాద్ హైదరాబాద్—500020. } జనరల్ మేనేజరు.

ప్రకటన

మా కో—ఆపరేటివ్ పథకము క్రింద 3 నెలలలోగా యేట్టి పెట్టుబడి లేకుండానే రు. 3851/— వరకు సంపాదించండి. వివరములకు వ్రాయండి. NIMCS (Regd). Azad Nagar(APM) Delhi-110051.

ఉబ్బసవ్యాధి పీడితులకు గమనిక చిత్రకూట ఆస్తమా మూలిక

ఆస్తమా, దగ్గు, పూపిరాడకపోవడం, వంటి రోగములు 10—11—73 తేది నిండుపౌర్ణమినాడు పాలలో మూలికను సేవిస్తే నయముగును. ఇంగ్లీషులో వ్రాయండి

Dama Haran Ashram P.O. Chitrakoot, U.P. 210204

రూ. 15/- లలోనే రేడియో



మా నావెల్ స్కీమ్ క్రింద మీరు బ్యాటరి సెల్లుతో పనిచేసే ట్రాన్సిస్టర్ పొందవచ్చును. పార్టులు జపాన్‌లో తయారుచేయబడినవి. వార్తలు, సంగీతం వినండి. ప్రపంచంలో యిక్కడైనను స్టాండింగ్ గా పోస్టేజి రు. 3/—వి.పి.పి. సర్కులర్కు వ్రాయండి. ఆమోదించబడకపోతే ధర తిరిగి చెల్లించబడు తుంది.

BUNTY RADIOS (B-23) DURIGANA, AMRITSAR

లాటరీలు

తమిళనాడు రాఫిల్ టిక్కెట్టు 2 పైసలు. డ్రా తేది: 13—11—73. రాజస్థాన్ స్టేట్ లాటరి టిక్కెట్టు 5 పైసలు. మొదటి బహుమతి 5 లక్షలు. డ్రా తేదీ: 14—11—73. 1 టిక్కెట్ వెల రూ. 1. పోస్టేజి అదనం. తపాలా ఖర్చులు: రిజిస్టర్డు పోస్టులో 1.25, సర్టిఫికేట్ ఆఫ్ పోస్టింగులో 0.30 మరియు అన్ని రాష్ట్రముల లాటరీ టిక్కెట్లున్ను మొత్తముగాను, చిల్లరగాను దిగువ తెలిపిన స్థలము వందు లభించును.

SUGAL LOTTERY AGENCY 214, Triplicane High Road, Madras-5.

మార్కెట్ ధరలు

మద్రాసు మార్కెట్

మద్రాసు, అక్టోబరు 23

వెండి ధరలు

వెండి కిలోగ్రాం 770—00. వెండి చిల్లర ధర 10 గ్రాం 7—80. కరోల్ సిల్వర్ కిలోగ్రాం 765—00.

బంగారం ధరలు

14 క్యారటు బంగారము: 1 గ్రాం చిల్లరగా 22—00 నగల బంగారము 22 క్యారట్లు 1 గ్రాం చిల్లరగా 34—75. 24 క్యారట్లు శుద్ధ బంగారము 10 గ్రాములు 364—50

వేరుశనగ నూనె

100 కిలోగ్రాములు టోకు ధర నామినల్ 710—00. అమ్మకంవన్న ఆదవం. చిల్లర ధర కిలో 1 కి 7—70.

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాంలు శీతాకాలపు సీనట్స్ కొత్తవి 275—00.

ఆముదం

100 కిలోగ్రాంలు తిరువణ్ణామలై నామినల్ టోకుధర తెలుపలేదు. చిల్లర ధర 665.00 సెలం లోటస్ బ్రాండ్ 16.05 కిలోగ్రాం టిన్ను 1 కి 107—00.

కొబ్బరి నూనె

క్వీన్ ఎం.ఎస్. మార్క్ టిన్ను 1 కి 16—06 కిలోగ్రాం ఎం. 204కు 207—00.

వెరుశనగ పిండి

69 కిలోగ్రాములబస్తా డి.ఏ. ఆయిల్ కేక్ క్వాలిటీ 63—00.

నువ్వుల నూనె

ఆగమార్క్, 17 కిలోగ్రాం 132—00 చిల్లర ధర కిలో 1 కి. 8—70

చక్కెర

హోల్‌సేల్ మార్కెట్ ధర 341కు 343—00

హైదరాబాద్ మార్కెట్ వెండి, బంగారం ధరలు

హైదరాబాద్, అక్టోబర్ 23 హైదరాబాద్‌లో వెండిధర ఈ క్రిందివిధంగా వున్నది.

వెండి కిలో	రు. 750—00
పది గ్రాములు	రు. 7—65

నెమలి



నెమలి దాని వస్త్రముల వయ్యారమును ప్రదర్శించును. క్యాశుయల్ కేమ్బ్రిక్స్, పైగ ఆవే మల్లులు అటువంటివే.

నెమలివలె మేమూ మా తయారీ గురించి గర్వపడుదుము. మెత్తని ఈకవలె మృదువైన మల్లులు, దాలాకాలము మన్ను కేంబ్రిక్స్, శుభ్రపరచుటకు సులభమైన లాంగ్‌క్లాతులు.

మా మృదువైన మల్లులు నాజూకైన బట్టలు తయారు చేయుటకు మీ బిడ్డల మృదువైన చర్మమును కాపాడు న్యాపీలు చేయుటకు ఉపయోగపడును.

కోమలమైన మల్లు జుబ్బాలు మీ పురుషదారుఢ్యతను వెల్లడించును

పీకాక్ కేంబ్రిక్స్ ఆకర్షణీయమైన బ్లౌసులను, మా లాంగ్‌క్లాత్ ఆదర్శమైన పెట్టికోటులు, షర్టులు, బ్లౌసులు, పిల్లోకేసులు మరియు బెడ్‌స్ప్రెడ్లులు చేయుటకు పేరుపొందినవి.

కోయంబత్తూరు మురుగన్ మిల్స్, కోయంబత్తూరు.

MMC

తమిళనాడు టెక్స్‌టైల్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో ఇది ఒకటి.

Criterion MMC 3020 TE A

ఏ నాట విన్నా ఇదే మాట!

మైనరు బాబు మైనరు బాబు మైనరు బాబు

శ్రీ సారథి, టి పి ఆర్ కంబైన్స్

మైనరు బాబు

తారినేని ప్రకాశరావు

తల నొప్పా?

బలీయమైన
మరియు విశ్వసనీయమైన

అనాసిన్

సత్వర నివారణ కల్గిస్తుంది

జలుబులు మరియు ఫ్లూల వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి
కండరాలు నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

అనాసిన్

భారతదేశపు
ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd.

A-70

విచిత్రపాత్రలో
ఊర్వశి & ఊర్వశి

కాలం త్రాచు పామై ఆమె
కంఠానికి చుట్టుకుంది!
అయినవాళ్ళు-కానివాళ్ళు
ఆమెను అనుమానించి
అవమానించారు. అయినా
ఆ కాలకూటవిషాన్ని
సహనంగా భరించింది!

సమత చిత్ర వారి

ఇదా లోకం

లక్ష్మి ఫిలింస్ రిలీజ్

రేపే విడుదల!

ఈదిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం!

అలంకార్ థియేటర్	...	విజయవాడ
శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్	...	గుంటూరు
నవరంగ్ థియేటర్	...	విశాఖపట్టణం
ఊర్వశి థియేటర్	...	రాజమండ్రి
మినర్వా టాకీస్	...	కాకినాడ
న్యూటాకీ పిక్చర్ ప్యాలెస్	...	నెల్లూరు
మినర్వా టాకీస్	...	విజయనగరం
శ్రీ వెంకటరామా టాకీస్	...	భీమవరం
శ్రీ గోపాలకృష్ణా టాకీస్	...	ఏలూరు
కృష్ణ కిశోర్ టాకీస్	...	మచిలీపట్నం
శరత్ టాకీస్	...	గుడివాడ
రత్నా టాకీస్	...	తెనాలి
మురళీ టాకీస్	...	శ్రీకాకుళం
శ్రీ పరమేశ్వరీ ప్యాలెస్	...	అనకాపల్లి
శ్రీ వెంకటేశ్వరా టాకీస్ (డీలక్స్ థియేటర్)	...	అమలాపురం
శ్రీవెంకటరామాథియేటర్	...	తాడేపల్లి గూడెం
శ్రీనివాసా డీలక్స్ థియేటర్	...	ఒంగోలు
రమేష్ థియేటర్	...	కడప
విక్టరీ టాకీస్	...	కర్నూలు
శ్రీ రఘువీరా టాకీస్	...	అనంతపూర్
రాయల్ పిక్చర్ ప్యాలెస్	...	బళ్ళారి
రామ్‌రాజ్ టాకీస్	...	తిరుపతి
దీపక్ మహల్	...	హైదరాబాద్
రీగల్ టాకీస్	...	హైదరాబాద్
అలంకార్ సినిమా	...	సికింద్రాబాద్
శ్రీ దుర్గా కళామందిర్	...	వరంగల్
వెంకటలక్ష్మి టాకీస్	...	ఖమ్మంమెట్టు

నవచిత్ర ప్రొడక్షన్స్ వారి

పసి హృదయాలు

దర్శకత్వం: యం. మల్లికార్జునరావు

నవయుగ

నేటి రాత్రి 9-30 గం.లకు వివిధ భారతిలో
శ్రీ కృష్ణగారి వ్యాఖ్యానంతో "పసి హృదయాలు"
ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

ఆత్రేయ
మధురమైన పాటలుగల
మహోజ్వల
వర్ణ చిత్రం!
తప్పక
చూడండి!

రవికళా మందిర్

మాయదారి మల్లిగాడు

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు
నిర్మాతలు: ఆదుర్తి భాస్కర్, ఎం.ఎస్. ప్రసాద్

అన్నపూర్ణ

అక్టోబర్

26

విడుదల!

గమనిక
26, 27, 28
తారీఖులలో
ఉదయం ఆటలు కలవు

విజయవాడ: కనకదుర్గ A/c

కాంపెనీరోస్

ఫ్రాంకొనేరో
థామస్ మిలియన్
జాక్ పలెన్స్

సినిమా స్కోప్ & కలర్

24-10-73 నుండి
ఉదయం, 9 గం. నుండి
11 గం. వరకు
రు 2-75 క్లాసుకు
అడ్వాన్సు బుకింగ్
కలదు!

GOLDEN

శ్రీ వెంకట రమణా రిలీజ్

---

6 గుణకారి మందులు

జలుబులకు జోరైన చికిత్స

రబెక్స్

జలుబు నుండి త్వరిత మైన ఉపశమనానికి ప్రత్యేకంగా
మాత్రీకరించ బడింది

90

అఖండ
విజయం
సాధించిన
చిత్రం!

ఎమ్. బాలయ్య గారు
సమర్పించు
అమృతా ఫిలింస్

నేరము శిక్ష

దర్శకత్వం
కె. విశ్వనాథ్

వ రోజు

కథ: బాలయ్య B.E. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
నిర్మాతలు: అలవర్తి సూర్యనారాయణ
మన్నవ వెంకట్రావు

శ్రీ ఫిలింస్

Veekay

70

వ రోజు

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

పల్లెటూరి బావ

నిర్మాత: ఎ.వి. సుబ్బారావు దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ నవయుగ

NVK

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Radhakrishna.

గంటల పంచాంగం

ప్రమాదిన. ఆశ్వయుజ బ. త్రయోదశి 1973 అక్టోబరు 24 బుధవారం బహుళ త్రయోదశి ప. 8-50, హస్త రా. 3-33, వర్జ్యం ప. 11-46 ల 1-23 కు. 1973 అక్టోబరు 25 గురువారం బహుళ చతుర్దశి ప. 8-34 చిత్త తె. 4-16, వర్జ్యం ప. 11-47 ల 1-26 కు.

శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

ప్రమాదిన. ఆశ్వయుజ బ. త్రయోదశి
బుధవారం

కాల్పుల విరమణ

హఠాత్తుగా మొదలయిన అరబ్బు – ఇస్రాయిల్ యుద్ధం హఠాత్తుగానే ఆగిపోయింది. ఏ విధంగా చూసినా ఇది అందరికీ సంతోషం కలిగించవలసిన విషయం. యుద్ధం లేనప్పుడు ఆవేశాలు చల్లబడి నిదానంగా ఆలోచించే అవకాశం అన్నివర్గాల వారికీ కలుగుతుంది. సోవియట్ యూనియన్‌నుంచి అత్యాధునిక ఆయుధసామగ్రి సంపాదించు కొన కలిగిన అరబ్బు దేశాల జనాభా కొన్ని కోట్లు. అమెరికా వద్ద మంచి ఆయుధాలు తీసుకునే ఇస్రాయిల్ జనాభా ఒక కోటిలో మూడవ భాగం ఉంటుంది. 1967లో అరబ్బులు ఇస్రాయిల్‌తో యుద్ధంచేసి కొన్ని రోజులలో ఓడిపోయారు. ఈసారి ఇలువేక పోరువా రెండువారాల దియగా పోట్లాడ గలిగారు. ఇదే వారికి ఒక్క పెద్ద విశేషంగా తోస్తున్నట్టుంది. యుద్ధం చివరి ఘట్టాలలో ఇస్రాయిల్ కొంచెం పుంజుకున్నట్టు కనిపిస్తుంది.

సోవియట్ ప్రధానమంత్రి పథకం వెలువడటానికి ఇస్రాయిల్‌దే పైచెయ్యి కావటమే కారణం అని కొందరి నమ్మకం. నిజం ఏమయినా కొన్ని లక్షల జనంకల ఇస్రాయిల్ కొన్ని కోట్ల అరబ్బులతో నిత్యకాలం వైరం పెంచుకుని నిలువలేదని అనుకుంటే తప్పులేదు. ఐక్యరాజ్యసమితి కోరిన కాల్పుల విరమణ అంశాలలో ఒకటి 1967 ఎల్లలకి సంబంధించినది. ఇస్రాయిల్‌ని పాత సరిహద్దులని మళ్లీ గుర్తించమంటే తన ఉనికికి పూచీ కావాలని కోరి తీరుతుంది. ఆధునిక పాశ్చాత్య దేశాల నాగరికత, ప్రజాస్వామ్య వ్యవస్థ కల ఇస్రాయిల్ శత్రు దేశాలన్నీ నియంతలచేత పాలింప బడేవే. అందులో కొన్నిటిలో చేతులు, తల కొట్టవెయ్యటం వంటి శిక్షలు అమలులో ఉన్నాయి. వాటి పాలకులు కొందరు పెట్రోలు ఆదాయాల వలన చెప్పలేనంత ఐశ్వర్యాలతో తులతూగుతూ ఉంటే ప్రజలు బాగా వెనుకబడిన దేశాల వారి జీవన ప్రమాణాలని అనుభవిస్తున్నారు. పాలస్తీనా కాందిశీకుల సమస్య అలాగ ఉండగా, అరబ్బు నియంతృత్వాల మధ్య ఇస్రాయిల్ ప్రజాస్వామ్య వ్యవస్థ పేచీకి దారి తియ్యక మానదు. ఇస్రాయిల్ చుట్టూ సంరక్షణ ఏర్పరిస్తే పాత సరిహద్దులు – కొన్ని సర్దుబాట్లతో – మళ్లీ అవతరించ గలవేమో చూడాలి. ఒకప్పుడు అమెరికా బలపరిచిన అరబ్బు నియంతలకి ఇకపయిన సోవియట్ యూనియన్ దగ్గిర కావచ్చు. ఈ స్నేహం ఆ దేశాలమీద ఎటువంటి ప్రభావం కనబరుస్తుందో ముందు ముందు కాని తెలియదు. పెట్రోలుని అమెరికా సంయుక్త రాష్ట్రాలు, పశ్చిమ యూరోపులకి అమ్మటమే అరబ్బు రాజ్యాలకి లాభకరంగా ఉంటుంది. వాటి పాలకులు దీనిని గుర్తించకపోరు. పెట్రోలు సంపద కల అరబ్బు దేశాలలోఉండే ప్రజల శ్రేయస్సుపట్ల పాశ్చాత్య దేశాల వారు మరికొంత శ్రద్ధ చూపించి నట్లయితే పశ్చిమ ఆసియాలో కయ్యానికి కాలుదువ్వే (పెట్రోలు లేని దేశాల) నాయకుల పలుకుబడి కొంత తగ్గుతుంది. ఈ ప్రాంతంలో శాంతియుత వాతావరణం ఏర్పరచటానికి, అరబ్బు – ఇస్రాయిల్ ద్వేషాలు తగ్గటానికి కావలసిన కృషి జరుగుతూనే ఉండాలి.

రాష్ట్ర రాజకీయ సమీక్ష

ఆరు సూత్రాల పథకం: 'కలయో వైష్ణవ మాయయో'!

ఆంధ్రప్రదేశ్‌లో "అతి త్వరలో" రాష్ట్రపతి పరిపాలనకు స్వస్తి చెప్పి ప్రజా ప్రభుత్వ ప్రతిష్ఠాపనకు చురుకుగా యత్నాలు జరుగుతున్నాయి. వచ్చే నెల పార్లమెంటు సమావేశంలోపల ఆ కార్యక్రమం పూర్తి కావచ్చునని ఇక్కడ రాజకీయ వర్గాలవారు అంచనాలు వేస్తున్నారు. వాస్తవానికి వివరణ అంటూ ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి ఒక ఉప సంఘాన్ని వెయ్యకుండా షట్‌సూత్ర ప్రణాళికను మార ఘూటాడ కుండా ఆమోదించివుంటే ఈ పాటికి ఆ కార్యక్రమం చాలా దూరం నడిచి ఉండేదని గూడా కొందరు తెలిసినవారు అంటున్నారు. షట్‌సూత్ర పథకాన్ని ఆమోదించాక సమితి రద్దు చెయ్యవలసి సుశిక్షితులైన కాంగ్రెస వారి కర్తవ్యమని, శాసనసభ కాంగ్రెసు పక్ష సభ్యులుగానే యథాప్రకారంగా వారు వర్తించవచ్చునని కాంగ్రెసు అధిష్ఠాన వర్గంవారి అంతరంగం తెలిసినవారు చెబుతున్నారు.

మొత్తానికి ఆంధ్ర సమస్య పరిష్కారానికి షట్‌సూత్ర పథకాన్ని ప్రజలు ఆమోదించారని కాంగ్రెసు నాయకులు చెబుతున్నారు. డా. మర్రి చెన్నారెడ్డి మటుకు అది సరియైన పరిష్కారం కాజాల దన్నారు. ప్రతిపక్షాలవారు కొందరు అంతే అంటున్నారు. కొన్ని ప్రతిపక్షాలు దాన్ని ప్రజలు ఆమోదించారని అన్నారు. విద్యార్థులు ఉభయ ప్రాంతాల్లో దాని ఎడ రవు అసమ్మతి తెలుప యత్నించారు గాని వారి ప్రదర్శన ప్రభావం తగినంత వ్యక్తం గాలేదు. ఉభయ ప్రాంతాల ప్రభుత్వోద్యోగులు అది పరిష్కారం గాదన్నారుగాని ఇదివరకే సమ్మెలవల్ల దెబ్బతిన్నవారు—కిమన్నాస్తిగానే ఉన్నారు. ఆంధ్ర ఉద్యోగ ప్రతినిధులు వివరణల కోసం ఢిల్లీ వెళ్లారు. వివరణలు స్వీకరించా వారు దాన్ని ఆమోదిస్తే ఎలాంటి ఆశ్చర్యమూలేదు.

షట్‌సూత్ర పథకం చూసిన కొందరు 'కలయో, వైష్ణవ మాయయో' అన్నట్లు ఉన్నదన్నారు. ముల్కీ ప్రాంతీయ సంఘం పోయినవనీ, వెనుకబడిన ప్రాంతాలకు చాలా డబ్బు వస్తోందని ఉద్యమం తర్వాత ఈ ఘన విజయం గుర్తించ దగినదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు. రాజధానిలో కేంద్ర విశ్వ విద్యాలయం, రాజధాని అభివృద్ధికి ప్రత్యేకధనం ఏర్పాటు ప్రాంతీయ సంఘం చేయని పనులనీ, స్థానికులకు ఉద్యోగాలనేవి తెలంగాణా వారు కోరిన సౌకర్యమే ఆంధ్రకు గూడా వర్తించబోతోందని మాజీ ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు అభిప్రాయం. తెలంగాణా ప్రజలే గాక తెనుగు ప్రజలందరకు ఇది శ్రేయస్కరమని భారత దేశంలో వెనుకబడిన ప్రాంతాల ప్రజల సమస్య పరిష్కారానికి ఇది మార్గదర్శకం అవాలి అంటున్నారు. ముల్కీ శబ్దం బదులు స్థానిక శబ్దం వచ్చినదని, రాష్ట్రంలో రెండు ప్రాంతాల బదులు 21 మండలాలుగా ఉద్యోగాలకోసం విభాగాలు వచ్చినవని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభృతులు విమర్శించారు. రాజధానిలో ఆంధ్రులకు సమాన హక్కులు ఎంత వరకు ఉన్నవో, స్థానిక శబ్దం లావాదేవీలు నిర్వచనం స్పష్టమైతేనేగాని లాభం లేదని పూర్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు హెచ్చరిస్తున్నారు. సమైక్యవాదులైన తెలంగాణా నాయకులందరూ రాజధానిలో అనేక సభలుపెట్టి తెలంగాణా వారికి ఈ పథకం ఎలా వరప్రసాదమో వివరిస్తూ వచ్చారు.

సూత్రాలు రూపొందించింది కేంద్రమేనని రాష్ట్ర నాయకులంటే, రాష్ట్ర నాయకులే సూత్రాలు సర్దుబాటుగా చేసుకున్నారు గనుక వివరణలు గూడా వారే సర్దుబాటు చేసుకోవచ్చని కేంద్ర నాయకుల అభిప్రాయం. మాజీ ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు వివరణలు కష్టంగాదని, దానికోసం ప్రజా ప్రభుత్వం రావడం ఆలస్యం కానవసరం లేదని చెప్పారు. ఆంధ్ర నాయకులు తమకు సందేహాలు ఏమీ లేవంటూనే తమ అనుచరులకోసం కేంద్రం వివరణలు ఇవ్వాలంటున్నారు. ఆంధ్రులకు, తెలంగాణావారికి ఇది లాభకరమనే భావం కలుగజేసిన కేంద్ర నాయకుల ప్రతిభ ప్రశంసనీయమే. ఇదివరకు అష్ట సూత్రాలు, పంచ సూత్రాలు, ప్రత్యేక పథకాలు వచ్చినా ప్రజకు తృప్తికల్గలేదు. ఈ షణ్మ సూత్రాలు ఆరోసూత్రాన్ని మినహాయిస్తే పంచసూత్రాలేనని కొందరు చెబుతున్నారు. పై అయిదు సూత్రాల వల్ల ప్రాంతీయ సంఘం, ముల్కీ నిబంధనలు ఇక అనవసరం అని ఆరో సూత్రం. ఆ రెండింటిని కొరత పై ఏర్పాట్లవల్ల తీరుతోం దన్నమాట. తెనుగువారు రాష్ట్రంలో రాజధాని మొదలు జిల్లాల వరకు విద్యా, ఉద్యోగ సౌకర్యాలలో ప్రాంతమూ, మండలమూ అనే వ్యత్యాసం లేక స్వేచ్ఛగా ప్రవేశం కలిగిననాడే తెనుగు జాతి నిజంగా గర్వించవలసి ఉంటుంది. ఎక్కడికక్కడ అనుమానాలు, శంకలతో సమైక్యంగా ముందుకు సాగుతామనుకోవడం భ్రమ కాగలదు. అరమరలు లేకుండా నిజంగా కలసి ఉందామనుకుంటే కలదు సుఖము. సంశయాలతో వ్యవహరిస్తే మళ్లీ ఒక అమూల్యమైన ప్రయోగాన్ని చేస్తున్నట్లే అనవచ్చు.

—పి. ఆర్.

మండలి తీర్మానం భారత్ వైఖరికి అనుగుణం: విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 23: మధ్య ప్రాచ్యంలో యుద్ధ విరమణను కోరుతూ భద్రతామండలి చేసిన తీర్మానం భారత్ ఆలోచనా సరళికి అనుగుణమైనట్టిదనీ, ఈ తీర్మానాన్ని యుద్ధంతో ప్రత్యక్ష సంబంధం కల దేశాలవారు ఆమోదించటం భారత్‌కు సంతృప్తి కలిగించిందనీ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

మరొక ప్రతిష్టంభన ఏర్పడకుండా చూచేందుకు మండలి తీర్మానాన్ని సత్వరంగా, సమర్థంగా అమలు జరుపవలసివుందని, అందుకు తగు చర్యలు తీసుకోబడగలవని భారత్ ఆశిస్తున్నదని ఆయన అన్నారు.

మధ్య ప్రాచ్యంలో ఆ ప్రాంతంలోని దేశాలన్నిటికీ గౌరవప్రదమైన, న్యాయమైన పద్ధతుల్లో శాశ్వత శాంతిని సాధించేందుకు మండలి తీర్మానం దోహదం చేయగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మధ్యప్రాచ్యంలో ఒక రాజీ తరువాత మరొక రాజీ ఒకయుద్ధ విరమణ తరువాత మరో యుద్ధ విరమణ జరుగుతూరావటంతో ప్రపంచం విసిగి వేసారిందనీ, ఇప్పుడుమండలి తీర్మానం క్రింద జరుగనున్న పరిష్కారం తుది పరిష్కారం కాగలదని భారత్ ఆశిస్తున్నదనీ ఆయన అన్నారు.

అరబ్ ప్రాంతాలు ఇస్రాయిల్ ఆక్రమణ కొనసాగటం వల్ల మరో సంఘర్షణ ఏర్పడే ప్రమాదం వుందనీ, అందువల్ల ఆ ప్రాంతాలు వెంటనే ఖాళీ చేయబడాలనీ, అప్పుడే న్యాయమైన, నిజమైన శాంతి సాధించబడగలదని ఆయన అన్నారు.

1967 మండలి తీర్మానాన్ని పూర్తిగా వెంటనే అమలు చేయటానికి ఉభయ పక్షాలూ అంగీకరించినందుకు ఆయన హర్షం ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుని హర్షం

మధ్యప్రాచ్యంలో శత్రు చర్యలు అంతం కావటం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు డా. ఎస్. డి. శర్మ హర్షం ప్రకటించారు.

అందరికీ న్యాయం సమకూర్చే పద్ధతిలో శాంతిని పునరుద్ధరించటానికి అన్ని పక్షాల వారూ కృషి చేయగలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీలో కూచిపూడి నృత్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 23: ఢిల్లీ తెలుగు నటీనట సమాఖ్య ఆధ్వర్యాన మొన్న ఆదివారం రాత్రి సప్రూహాల్‌లో, ప్రసిద్ధ కూచిపూడి నృత్య కళాకారులు శ్రీ రాజారెడ్డి, శ్రీమతి రాధారెడ్డిల నృత్యప్రదర్శన జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రదర్శన విరామ సమయంలో శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ, రాజా, రాధారెడ్డిల నృత్య కౌశల్యాన్ని ప్రశంసించారు. కళాకారు లిద్దరికీ ఉజ్వల భవిష్యత్తు వుంటుందనటంలో యెటువంటి సందేహం లేదని ఆయన అన్నారు.

దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ నృత్య ప్రదర్శన ప్రేక్షకుల మన్ననలను పొందింది. భామాకలాపం, కృష్ణునికి సత్యభామ లేఖ, ఘట్టాలలో శ్రీమతి రాధ ప్రదర్శించిన నృత్య సాంప్రదాయుల విన్యాసం, హావభావాలు, నటనా రీతులు ఉన్నతస్థాయిలో సాగి అందరినీ ముగ్ధులను కావించాయి. శ్రీ రాజారెడ్డి పళ్లెంపై నృత్యం చేసే సన్నివేశం ప్రేక్షకులను ఎంతో అలరించింది.

ప్రసిద్ధ కూచిపూడి నృత్య విద్వాంసుడు శ్రీ వేదాంతం ప్రహ్లాదశర్మ ఈ ప్రదర్శనకు సూత్రధారిగా వ్యవహరించారు. నటీనట సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సి.హెచ్. జి. కృష్ణమూర్తి ప్రారంభంలో ముఖ్యఅతిథికి, పత్రికలకు స్వాగతం చెప్పారు.

శ్రీ ఆరుద్రచే సంజీవయ్య స్మారకోపన్యాసం

దాదాపు దశాబ్దం పాటు తమ సంస్థకు అధ్యక్షుడుగా వ్యవహరించిన కీ. శే. దామోదరం సంజీవయ్య పేరిట ప్రతి రెండేళ్లకొకసారి తెలుగుదేశంలోని ప్రసిద్ధ వ్యక్తి చేత స్మారకోపన్యాసం ఇప్పించాలని చేసిన నిర్ణయం ప్రకారం, స్థానిక తెలుగు సమితి వచ్చే ఏడు ఫిబ్రవరి 14, 16వ తేదీలలో ప్రసిద్ధ కవి శ్రీ ఆరుద్రచే ఈ ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు.

శ్రీ ఆరుద్ర 'తెలుగు సాహిత్యంలో సాహాస్యము' అనే అంశంపై ఉపన్యసిస్తారు. ఉపన్యాస పూర్తి పాఠాన్ని తెలుగు సమితి పుస్తక రూపంలో వెలువరించడం గూడా జరుగుతుంది.

ఉపాధ్యాయుల పదవులు కొనసాగింపు

హైదరాబాద్, అక్టోబరు 22: పంచాయతీ సమితులలో నిరుద్యోగ నివారణ కార్యక్రమం క్రింద ఉపాధ్యాయులుగా నియమించినవారిని పనులలో కొనసాగనీయవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ జి. బాలస్వామి ఒక ప్రకటనలో తెలియచేశారు. వారికి గత 8 నెలలుగా జీతాలు చెల్లించడం జరగలేదని ఆయన అన్నారు.

ఢిల్లీ పథకంలోని ఆరు సూత్రాలపై వివరణల పూర్తి పాఠం

న్యూఢిల్లీ, అక్టోబరు 23: ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సూచించిన ఆరు సూత్రాల పథకంపై వివరాల పూర్తి పాఠం ఈ క్రింద పొందుపరచ బడింది.

ఆంధ్రప్రదేశ్‌లోను, దేశంలో ఇతరత్రాను వివిధాభిప్రాయాలు కలిగిన ప్రజల మద్దతు లభించిన ఆరు సూత్రాల పథకాన్ని వివిధ దృక్కోణాలలో పరిశీలించి దాని ఫలితాలు ఎలా వుండగలవన్న విషయమై మాలో మేము, కేంద్ర నాయకులతో చర్చించాము. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని త్వరగా సాధించేందుకు రాష్ట్రంలో మొత్తంమీద సమాభివృద్ధిని సాధించేందుకు అనుసరించే విధానాన్ని సూచించేందుకు, విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ సేవలలో అభివృద్ధి మార్గాలలో వివిధప్రాంతాలకు సమానావకాశాలు లభించేట్లు చూసి ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య పూర్తి భావసమైక్యతను సాధించేందుకు ఈ పథకం ఉద్దేశించ బడింది. ఈ పథకంలో నిర్దేశించిన విధానాల్ని స్పష్ట్య నిర్దిష్టము, సమగ్రము, ఆచరణయోగ్యము అయిన పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము రూపొందించవలసి ఉంటుంది. ఆరు సూత్రాల పథకంలోని ప్రధానాంశాలను అందరికీ అర్థమయ్యేవిధంగా వివరించడం బాగుంటుందని మేము అభిప్రాయపడ్డాము.

వెనుకబడిన ప్రాంతాలను శీఘ్రంగా అభివృద్ధిపరచాలన్న విషయాన్ని ఈ పథకం నొక్కిచెబుతున్నది. రాష్ట్రంలో ఏఏ వెనుకబడిన ప్రాంతాలో తేల్చి చెప్పడం సాధ్యమా అన్న విషయాన్ని మేము చర్చించాము. లక్ష్యాత్మక దృక్పథంతో ప్రణాళికా సంఘంతో సంప్రదించి వెనుకబడిన ప్రాంతాలను నిర్ణయించాల్సి ఉంటుంది. వీలయినంత త్వరగా ఈ నిర్ణయించేసే బాధ్యతను ప్రభుత్వానికి విడిచిపెట్టవలసి వుంటుంది.

"అటువంటి ప్రాంతాల అభివృద్ధికి పథకాలను వేయాలి. వాటిని అమలుజరిపేందుకు కావలసిన వనరులను రాష్ట్ర ప్రణాళికా వనరులనుంచేగాక, కేంద్రంనుండి లభించే ప్రత్యేక సహాయంనుండికూడా కేటాయించాలి. పథకాలు తయారు చేయడంలోను, వాటికి వలసిన వనరులను కేటాయించడంలోను రాష్ట్ర ప్రణాళికా సంఘం చాలా ప్రధానపాత్ర వహించాల్సి ఉంటుంది. సాధారణ ప్రణాళికా పథకాలను, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వేయబడిన ప్రత్యేక పథకాలను సమన్వయించడంలో కూడా రాష్ట్ర ప్రణాళికాసంఘం పాత్రను గట్టిగా పెంపొందించవలసి ఉంది. కనుక ఆ సంఘం ముఖ్యమంత్రి, కొందరు మంత్రివర్గ సహచరులు, నిపుణులు, ప్రజా ప్రతినిధులు, తదితరులతో కూడిన చాలా ప్రధానమైనదిగా దానిని ఏర్పాటుచేయాలి.

రాష్ట్ర ప్రణాళికా సంఘం విధులు బాధ్యతల విస్తృతి వివిధ ప్రాంతాల అభివృద్ధిని సమన్వయించడంలో గల ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని, దానిని ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక, అభివృద్ధి సంఘం అని, దాని ఉపసంఘాలను ప్రాంతీయ ప్రణాళిక అభివృద్ధి సంఘాలు అని పిలవడం బాగుంటుంది. ఈ సంఘాలలో ఎవరికి ప్రాతినిధ్యం ఇవ్వాలి, అవి ఏ విధానాలు అనుసరించాలి, అవి నిర్వహించాల్సిన పాత్ర వగైరా విషయాలను ప్రభుత్వ నిర్ణయానికి విడిచి పెట్టాలి.

రాష్ట్ర ప్రణాళికా సంఘానికి ఆయా వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి పథకాలు రచించడంలో స్థానిక పరిస్థితులను బాగా వివరించడానికి, తదుపరి వాటి అమలును గురించి ప్రజలకు తెలియ చెప్పేందుకు స్థానిక సంఘాలు సహాయపడతాయి. కనుక ఈ సంఘాలలో స్థానికులు తగినంత సంఖ్యలో సభ్యులుగా ఉండవలసి ఉంటుంది. అది మరీ పెద్దది చిన్నది కాకుండా తగుమాత్రమైనదిగాను స్థానిక పరిస్థితులు తెలిసి సమర్థంగా జరిపేందుకు వీలయినదిగా ఉండాలి. వీటికి పూర్తిగా ప్రభుత్వ మద్దతు లభించడానికి వీలుగా వీటికి అధ్యక్షుడుగా ముఖ్యమంత్రి వ్యవహరించడం బాగుంటుందేమో ఆలోచించాలి.'

రాజధాని అభివృద్ధి సంస్థ

రాష్ట్రాభివృద్ధికి రాష్ట్ర ప్రణాళికలో ఉద్దేశించిన కార్యక్రమాలు రాజధాని అభివృద్ధికికూడా ఉపయోగపడతాయి. పట్టణ ప్రాంతాల అభివృద్ధి, గృహనిర్మాణం, నీటి సరఫరా విద్యా వైద్య సౌకర్యాల విస్తరణవంటి ఇతర పథకాలుకూడా రాష్ట్ర ప్రణాళికలో భాగంగానేవుంటాయి. ఈకార్యక్రమాల అమలుకు కేంద్రం ఇచ్చే ప్రత్యేక సహాయంకూడా కొంత తోడ్పడగలదని ఆరుసూత్రాల పథకం సూచిస్తున్నది. ఈ పథకం రాజధాని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పరచాలని ఉద్దేశిస్తోంది గనుక, రాజధాని అభివృద్ధి సంస్థ నొకదానిని ఏర్పాటుచేసే విషయంకూడా ప్రభుత్వం ఆలోచించవచ్చు.

"ఉద్యోగాలకు సంబంధించి నంత వరకు వివిధ ప్రాంతాల ప్రజలకు ఉద్యోగావకాశాలు, ప్రమోషన్ అవకాశాలు సమానంగా ఉండాలని ఆరు సూత్రాల పథకం ప్రధానంగా ఉద్దేశిస్తున్నది. "స్థానిక అభ్యర్థులు" "స్థానిక" అనే ప్రాంతాలు అనేవి పరస్పర సంబంధం కలిగినట్టివి. 'స్థానిక' అనే పదాన్ని నిర్ణయించేప్పుడు జిల్లా స్థాయికితగ్గి ఆలోచించరాదు. నాలవ తరగతి ప్రభుత్వోద్యోగాలకు, ఎల్. డి. సి., జిల్లా ప్రభుత్వ కార్యాలయాలలో వాటికి సమానమైన ఉద్యోగాలకు జిల్లాయే ప్రాంతంగా పరిగణింపబడుతుంది. ఇతర రకాల ప్రభుత్వోద్యోగాలకు ప్రక్క ప్రక్కన ఉన్న జిల్లాలను కలిపి డివిజన్లుగా ఏర్పాటు చేయడం వాంఛనీయం. మొత్తం రాష్ట్రాన్ని అందుకై అయిదారు డివిజన్లుగా విభజించడం బాగుంటుందని మా అభిప్రాయం. వాటిలో కంటోన్మెంటు ప్రాంతంతోసహా జంట నగరాలను ఒక ప్రాంతంగా ఏర్పాటుచేయాలి.

"స్థానిక అభ్యర్థి ఆ ప్రాంతంలో నివసించినవాడో లేక, ఉద్యోగానికి విద్యార్హత ఆ ప్రాంతంలో పొందినవాడో కావచ్చు. కనీసం మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన విద్యార్హతను ఆ ప్రాంతంలో సాధించినవాడుగా అయినా వుండాలి. వీటిలో కనీసార్హతను లెక్కలోకి తీసుకోవాలి. విద్యార్హతలు గమనించాల్సిన అవసరం లేని సందర్భాలలో నివాసార్హత చాలు. ఇతర సందర్భాలలో స్థానిక విద్యాసంస్థలలో విద్యాభ్యాసం అర్హతను పరిగణించడం వీలుగా ఉంటుంది, ఒకే అభ్యర్థి రెండు ప్రాంతాలవాడుగా ఏ పరిస్థితిలోనూ పరిగణించరాదు. ఈ నిర్ణయించడంలో ఇబ్బందులు ఎదురవకుండ కొన్ని మినహాయింపులు రూపొందించుకోవచ్చు. స్థానికుడనిపించుకోడానికి ఆ ప్రాంతంలో నివాస కాలం, లేక చదువుకున్నకాలం మరీ ఎక్కువగా గాని, తక్కువగాగాని కాక, తగు మాత్రంగా ఉండాలి. ఈ సమస్య వివిధ లక్షణాలను ప్రజలకు వివరించిన అనంతరం ఆ కాల నిర్ణయం చేయడం ఏమంత కష్టం గాదని మా చర్చల్లో అభిప్రాయపడ్డాము.

"స్థానిక అభ్యర్థులకు నూటికి నూరు పాళ్ళు ప్రాధాన్యం ఇవ్వరాదు. నాల్గవతరగతి ఉద్యోగాలకు ఇది 80 శాతంగా ఉంటే చాలు. ఇతర నాన్ గజిటెడ్ ఉద్యోగాలకు ఇది 70 శాతంగా వుండాలి. గజిటెడ్ ఉద్యోగాలకు ఈ శాతం 60 గా ఉండాలి. వివిధ ప్రాంతాలలో పెద్దపెద్ద అభివృద్ధి పథకాలు అమలు జరిగే దృష్ట్యా ఉద్యోగావకాశాలుకూడా బాగా పెరిగే అవకాశం ఉందని గుర్తుంచుకోవాలి. అన్ని ప్రాంతాలమధ్యా వీటిని సమంగా పంచడం అవసరం. అందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిరావచ్చు. మార్పుచెందిన పరిపాలనా విధానాలమూలంగా జంటనగరాల అభ్యర్థుల అవకాశాలకు దెబ్బతగిలే పక్షంలో తగు సర్దుబాటు చర్యలు తీసుకోవలసి ఉంటుంది.

"ఉద్యోగాలకు అభ్యర్థులను నిర్ణయించే యంత్రాంగం విషయంలో, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అప్పగించిన ఉద్యోగాలను వారి చేతుల్లోనే ఉండడం బాగుంటుంది. సర్వీస్ కమిషన్ అధికార పరిధి, బలం, హోదా, అది చక్కగా పని చేయడానికి ప్రత్యేక చర్యలేమైనా తీసుకోవాలా అన్న విషయం ఆలోచించాల్సి ఉంటుంది. కమిషన్ పరిధినుంచి కొన్ని ఉద్యోగాలను తప్పించే సందర్భంలో వాటికి అభ్యర్థులను నిర్ణయించేందుకు జిల్లా, డివిజన్ స్థాయిలలో ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయడం బాగుంటుంది.

"సమగ్రంగా వివరంగా పథకాలు తయారుచేసి, కాలక్రమేణా వాటిని అమలు పరచడానికి కావలసిన విధాన సూచనలు ఆరు సూత్రాల పథకంలో వున్నాయని మేము తృప్తిపడ్డాము. ఈ పథకం అమలుతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన నైపుణ్యం, జాతీయస్థాయిలో మార్గదర్శకత్వం లభించగలవు. ప్రజాప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో ఆరు సూత్రాల పథకం అమలు బాధ్యతను రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు వహించేందుకు రంగం సిద్ధం అవుతుంది."

మా ఊరి సమస్య

రోడ్లు — బురద

(10 రూ.ల బహుమతి పొందిన లేఖ)

పూరంతా చిమకు
కంటికి రాదు — కునుకు
ఎలా వెళ్ళేది — తుణుకు
అసలు రోడ్డు — గతుకు
ఇది మా వూరి — కేటుకు.

వెంగల కనికిరెడ్డి. 5/52 వెంగలవారి పాలెం (పో). వయా పెనుమంట్ర, ప. గో. జి.

అదనపు సంపాదన

విజయవాడనుండి మా వూరికి ఆర్. టి. సి. చార్జి 95 పైసలు. చిల్లర లేక ప్రయాణికులు రూపాయి యిచ్చినచో, డిపోలోగాని, బస్సులలోగాని మిగిలిన డబ్బులు, చిల్లర వారివద్ద వున్ననూ ఇవ్వరు. మా వూరివారికి ఇదొక పెద్ద సమస్య.

గురజాడ విజయరామయ్య బి.కాం. కేరాఫ్ తంగెళ్ళ వెంకటేశ్వరరావుగారు, అడవినెక్కలము, కృష్ణా జిల్లా.

గూడూరుతాలూకాలో క్షామ పరిస్థితి: శ్రీనివాసులు రెడ్డి విజ్ఞప్తి

కోట, అక్టోబరు 22: నెల్లూరు జిల్లా, గూడూరు తాలూకాలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడి ఉన్నాయని, ఇంతవరకూ వర్షాలు లేవని, మాగాణి చెరువులలో ఒక చుక్క నీళ్ళుకూడా లేవని, స్వర్ణముఖి, మామిడి కల్వ, చల్లకల్వ పూర్తిగా ఎండిపోయాయిని, గూడూరు తాలూకా అంతటా కరువు పరిస్థితులు యేర్పడి ఉన్నాయని శాసన సభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలియ చేస్తున్నారు.

ఆయన యింకా యిలా వివరించారు: ఏదో కొద్ది ఫిల్టర్ బావుల క్రింద తప్ప ఇంత వరకు మొలగొలుకులు నాట్లు పడలేదు. నారుమళ్ళు మాడిపోతున్నాయి. అధిక దిగుబడినిచ్చే ఐ.ఆర్—20, మసురి వంటి రకాలు విద్యుత్‌మోటార్ల సహాయంతోవేసినవి కూడా మాడిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఇటీవల విద్యుచ్ఛక్తి రేటును యూనిట్‌కు 12 పైసలనుండి 16 పైసలకు పెంచింది. ఇది రైతులకు భరించరానిదిగా పరిణమించింది.

సహజ నీటి వసతులు పూర్తిగా ఎండి పోయాయి. విద్యుత్‌మోటార్ల సహాయంతో వ్యవసాయం చేయడం భరించరానిదయింది. రైతులు నరక యాతనలు అనుభవిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి రైతులను రాష్ట్రపతి పాలనలో రాష్ట్రంలో పూర్తిగా అశ్రద్ధ చేయడం జరిగింది. రైతులు ఒక్క మూట రసాయనిక ఎరువునైనా పొందలేకుండా ఉన్నారు.

"నెల్లూరు జిల్లాలో మేలురకంగా చెప్పబడే మొలగొలుకులకు రసాయనిక ఎరువులు లభించక రైతులు ఆందోళన చెందుతున్నారు.

"వాతావరణ పరిస్థితుల ప్రతికూలించి పనులు లేక వ్యవసాయ కూలీలు నానా యాతనలు అనుభవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు కరువు పనులు ప్రారంభించ లేదు. అంతేగాక, పన్నులు, ఋణాలు వసూలు చేయడం నేటికీ కొన సాగిస్తున్నది. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, ప్రభుత్వం వాటిని వినిపించుకోవడం లేదు. ధాన్య సేకరణకు ప్రభుత్వం రైతులను బాధిస్తున్నది.

"భారతదేశంలో వ్యవసాయం ఒక జూదం లాంటిది. కేవలం ఋతు పరిస్థితులపై ఆధారపడి నటువంటిది. ఇంతవరకు అవసరమైనప్పుడు రైతులకు సహాయ పడలేక పోతున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించ లేదు. గతయేడు శ్రీ ఆర్. పార్థసారధి కలెక్టరుగా ఉండగా మంజూరైన వాటికి మించి కరువు పనులు జరిపించారు. మంజూరుకు మించిన పనుల బిల్లులు రు. 7 లక్షలకు మించి పోయాయి. వాటిని నిర్వహించిన వారు ఆ బిల్లులు వసూలు చేసుకునే మార్గం లేక వాపోతున్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా విచారించి న్యాయం చేకూర్చడం లేదు. వారు నెల్లూరు జిల్లా అప్పటి కలెక్టరు, జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మాటమీద పనులు పూర్తి చేశారు" అని ఆయన వివరించారు.

కరువు పనులు ప్రారంభించి కరువు నివారణ చర్యలు వెంటనే తీసుకోకపోతే పరిస్థితి ఆకలి చావులకు దారి తీయగలదని ఆయన పేర్కొన్నారు. (పవారపుచెల్లింపులు) విరమించి, ప్రత్యేకంగా గూడూరు తాలూకాలోను, నెల్లూరువంటి ఇతర కరువుతో బాధ పడుతున్న జిల్లాలలోను ప్రజలను కాపాడేందుకు తగు చర్యలు తీసుకోమని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలనపై రిట్: హైకోర్టు కొట్టివేత

కటక్, అక్టోబరు 22: ఒరిస్సాలో రాష్ట్రపతి పాలన విధింపును సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీ ఎ. కె. మిశ్రా, న్యా. శ్రీ ఎస్. కె. రాయిలతో కూడిన డివిజన్ బెంచి నేడు కొట్టివేసింది.

శ్రీమతి నందిని శతపథి మంత్రివర్గం రాజీనామా అనంతరం గవర్నరు పంపిన నివేదిక ఆధారంగా ఏర్పాటైన రాష్ట్రపతి పాలనను సవాలుచేస్తూ ఈరిట్ దరఖాస్తు దాఖలైంది.

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి

38 వ సర్గ

ఇదం శ్రేష్ఠ మభిజ్ఞానం
బ్రూయాస్త్వం తు మమ ప్రియం
శైలస్య చిత్రకూటస్య
పాదే పూర్వోత్తరే పురా 12
తాపసాశ్రమవాసిన్యాః
ప్రాజ్యమూలఫలోదకే
తస్మిన్ సిద్ధాశ్రితే దేశే
మందాకిన్యా విదూరతః 14

మేము అరణ్య వాసానికి వచ్చి చిత్రకూట పర్వతానికి ఈశాన్య దిక్కుగా ఉన్నచోట కొంత కాలం ఉన్నాము. ఆ ప్రాంతములో తపస్సిద్ధులు, వయోవృద్ధులూ అయిన మునులు ఉండేవారు. ఆ ప్రదేశం మునుల నివాస స్థానమే కాక, గంగానది దానికి చాలా దగ్గరగా ప్రవహిస్తూ ఉండడంవల్ల, యింకా పవిత్రత ఎక్కువ అయింది. తాపస జీవితం గడపే వారికి అక్కడ కందమూల ఫలజలాలు సమృద్ధిగా లభిస్తాయి.... ఆ ప్రాంతములో పర్ణశాలలో మేము తాపసుల్లాగా నివసించిన కాలములో జరిగిన ఒక సంఘటన చెప్తాను. అదే ఆనవాలుగా నా నాథునితో చెప్పు! నేను చెప్పినట్టుగా.

తస్యోపవనషండేషు
నానాపుష్ప సుగంధిషు
విహృత్య సలిలక్లిన్నా
తవాంకే సముపావిశమ్ 14

ఒకనాడు మన పర్ణశాలకి ప్రక్కనున్న పువ్వుల తోటలో మనం కొంత సేపు విహరించి రకరకాల పువ్వుల అందాలు ఏకి, తియ్యని పరిమళానికి ఆనందిస్తూ ఒక చోట విశ్రాంతిగా కూర్చున్నాము. నేను నా శరీరమంతా చెమట పట్టి చీదరగా ఉండడం వోర్చుకో లేక నీ తొడ మీద కూర్చున్నాను.

తతో మాంస సమాయుక్తో
వాయసః పర్యతుండయత్
తమహం లోష్ఠ ముద్యమ్య
వారయామిస్మ వాయసమ్ 15

ఆ సమయంలో ఒక కాకి వచ్చి మాంసాశతో, నన్ను తీవ్రంగా పొడిచింది. నేను ఒక మట్టిబెడ్డతో, దానిని వేసి బెదిరించాను.

దారయన్ స చ మాం కాక
స్తత్రైవ పరిలీయతే
న చాప్యుపారమ న్మాంసా
ద్భక్షార్థీ బలిభోజనః 16

మట్టి బెడ్డ దెబ్బతిని ఆ కాకి పచింత సేపు చెట్టుకొమ్మమీదా, పువ్వుల తీగల చాటునా.... అలా నక్కి ఉంటూ మళ్ళీ వచ్చి నన్ను పొడుస్తూనే ఉండేది. మాంసంమీది ఆశ ... వదలి పోదది. నేను నేలకి దొరికిన మట్టి బెడ్డలు దాని మీద విసురుతూనే ఉండేదానను.

ఉత్కర్షన్త్యాం చ రశనాం
క్రుద్ధాయాం మయి పక్షిణి
స్రస్యమానే చ వసనే
తతో దృష్టా త్వయా హ్యహమ్ 17

మట్టి బెడ్డల దెబ్బలకి ఆ కాకి లక్ష్య పెట్ట లేదు. నాకు దానిమీద పట్టరాని కోపం వచ్చి కొట్టడానికి ఒడ్డాణం తీశాను. గబగబా నాలుగడుగులు వెళ్ళాను దానిని ఒడ్డాణంతో బెదిరిస్తూ. ఒడ్డాణం తీయడంతో చీర కొంచెం జారింది. ఆ జారుతున్న నన్ను నీవు అదోరకంగా చూశావు.

(సశేషం)

దినఫలం

24—10—1973 బుధవారం

(శక సం. 1895 కార్తీక మాసం 2)

మేషం :— ఈ దినం మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఉద్యోగంలో యితరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

వృషభం :— వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహసములో కూడిన వ్యవహారాలు లాభింపగలవు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిథునం :— మీ సంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కర్కాటకం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. సంతోషకరమైన సమాచారం అంద గలదు.

సింహం :— భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. [illegible] వస్తుంది. [illegible]

కన్య :— వృత్తిలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. ఆరోగ్యం బాగుంటుంది. విలాస వస్తువులు కొంటారు.

తుల :— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోనడం తగదు. ప్రయాణాలలో శ్రమ కలుగుతుంది.

వృశ్చికం :— సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సాహిత్య కళారంగాల్లో, మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

ధనుస్సు :— మీ కంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం :— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

కుంభం :— ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వృత్తిలో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. సంతానానికి అనారోగ్యం చేయవచ్చును.

మీనం :— మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. ప్రయోజనం గల [illegible] యేర్పడగలవు. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

—మహేష్

ఆకాశవాణి

అక్టోబర్ 25 గురువారం

హైదరాబాదు—ఎ

405.4 మీటర్లు

ఉ. 4—30 నాదస్వరం (మద్రాస్ నుండి రిలే) 6—10 భక్తి రంజని:దీక్షితర్ కృతులు 7—15 సంస్కృత పరిచయం : కాళిదాసు కుమార సంభవం పంచమసర్గ — కేశవపంతుల నరసింహశాస్త్రి 8—20 విజయవాడవారి

మ. 1—10 చిత్రసీమ: మట్టిలో మాణిక్యం, బందిపోటు దొంగలు, నీతి—నిజాయితీ, మాతృమూర్తి, లేత మనసులు, శభాష్ వదిన 1—30 దీక్షితర్ కీర్తనలు.

సా. 6—30 జాలహార్ 7—45 చిత్రసీమ: అమాయకురాలు, పూజాఫలం, మాయాబజార్, బంగారు మనసులు 8—15 లలిత సంగీతం: దీపావళి గేయాలు 9—15 వాద్య కచేరీ.

హైదరాబాదు—బి

214.4 మీటర్లు

ఉ. 7—05 లలిత సంగీతం: వి. వాసుదేవన్ 8—10 చిత్రసీమ 9—00 బిస్మిల్లా ఖాన్, బృందం: షెహనాయ్.

మ. 2—30 భీమ్‌సేన్ జోషి.

సా. 5—30 ఎస్. విజయలక్ష్మి, ఎస్. లలిత 5—45 చిత్రసీమ 7—05 టి. హెచ్. సత్య ప్రకాశ్:సితార్ 9—00 బిస్మిల్లా ఖాన్, బృందం: షెహనాయ్.

విజయవాడ

354.1 మీటర్లు

ఉ. 4—30 మద్రాస్ వారి 6—05 భక్తిరంజని 7—15 సంస్కృత పరిచయం 8—20 ఆట్లూరి వీరభద్రయ్య:నాదస్వరం.

మ. 11—45 చిత్రతరంగిణి : లాటరీ టిక్కెట్టు, విజయం మనదే, పెళ్లికూతురు 12—05 ముత్తుస్వామి దీక్షితర్ కృతులు: నిలయవిద్వాంసులు 1—20 చిత్రతరంగిణి: మనసే మందిరం సంగీత లక్ష్మి 1—30 ఆట్లూరి వీరభద్రయ్య: నాదస్వరం 2—10 చిత్రతరంగిణి: అఖండుడు, బాలరాజు కథ, చిట్టి చెల్లెలు, ధర్మదాత జగత్ జెట్టీలు కథానాయిక మొల్ల.

సా. 6—30 చిత్రతరంగిణి: అగ్గిపిడుగు, మానాన్న నిర్దోషి లక్ష్మీకటాక్షం 9—30 అఖిలభారత నాటకం.

మద్రాసు—ఏ

416.7 మీటర్లు

ఉ. 7—30 వందేమాతరం తిరువారూర్ రాజరత్నం:నాదస్వరం 6—35 సంగీతామృతం :పి. కె. పట్టమ్మాళ్ 7—25 సంగీత మంజరి :పి. పి. పద్మ విజయటవిశ్వనాథ్ వీణ.

మ. 12—04 ఎ. మయూరవల్లి, ఏ. కౌసల్య 12—50 మెల్లిశ్రీ: ఎస్.సి. శీతంకర పళ్లి 1—04 చిత్రగానం 1—30 తిరువళ్ళూర్ వీరరాఘవన్: వయొలిన్ 2—30 ఎ. మయూరవల్లి, ఎ. కౌసల్య 3—04 తిరువళ్ళూర్ వీరరాఘవన్ : వయొలిన్.

సా. 5—04 టి. ఆర్. వి. రాజరత్నం క్లారినెట్ 8—04 సులోచనా పట్టాభి రామన్.

మద్రాసు—బి

211.3 మీటర్లు

సాయంత్రం: 6—30 మహిళామండలి స్త్రీలకార్యక్రమము—శుభ పర్వదినాలు, వాటి ప్రత్యేకత : దీపావళి—ప్రసంగం.

ఆరబ్ ప్రాంతాల ఖాళీ: సమితి తీర్మానం పై ఇస్రాయిల్ వివరణ

టెల్అవీవ్, అక్టోబరు 22 : మధ్య ప్రాచ్యంలో కాల్పుల విరమణను కోరుతూ ఐక్య రాజ్య సమితి చేసిన తీర్మానాన్ని ఆమోదించాలని ఇస్రాయిల్ ప్రభుత్వం నిశ్చయించింది.

సమితి తీర్మానం ప్రకారం కాల్పుల విరమణ సమయానికి రెండు పక్షాల సైన్యాలు ఏయే ప్రదేశాలలో వున్నాయో అవి ఆ ప్రదేశాలలోనే వుండి పోవాలని ప్రభుత్వ ప్రకటన ఒకటి ఇక్కడ తెలిపింది.

యుద్ధ ఖైదీల బదలాయింపు వెంటనే జరుగాలని గూడా ఇస్రాయిల్ కోరుతున్నది. నాలుగు గంటలసేపు తీవ్రమైన వాదోప వాదాల జరిగిన తర్వాత ఇస్రాయిల్ ప్రభుత్వం సమితి తీర్మానం ఆమోదించటానికి నిశ్చయించిందని ఇక్కడ రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. దేశ నాయకుల మధ్య ఈ వాదోప వాదాల జరుగుతున్నంత సేపూ ప్రభుత్వం వాషింగ్టన్‌తో నిరంతరం వర్తిస్తూ నే వున్నది.

ఆక్రమిత ప్రాంతాలు ఖాళీ చేయాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి 1967 సం॥లో చేసిన 242 వ తీర్మానానికి ఇస్రాయిల్ అంగీకరించటానికి సంబంధించిన విశదీకరణను భద్రతా మండలికి ఎరుక పరచాలని తమ ప్రతినిధిని కోరుతున్నట్లు కూడా ప్రభుత్వ ప్రకటనలో వున్నది. కాల్పుల విరమణకు అమెరికా తీసుకున్న చొరవను అంగీకరించటానికి 1970 సంవత్సరంలో తాము నిశ్చయించామని, అప్పుడు మేము అర్థం చెప్పిన రీతిలో ఆ తీర్మానాన్ని అంగీకరించటానికి ఒప్పుకొన్నామని ఈ ప్రకటన స్పష్టం చేసింది. ఈ విషయాల్ని 1970 వ సంవత్సరం ఆగస్టు 4 వ తేదీన ఐక్యరాజ్య సమితికి తెలిపామని గూడా వారు పేర్కొన్నారు.

సమితి తీర్మానాన్ని గురించి ఇక్కడ జరిగిన చర్చలలో అమెరికా—రష్యా ప్రతిపాదనను అంగీకరించకపోతే, ఇస్రాయిల్ తీవ్రభారాన్ని నెత్తిన పెట్టుకొన్నదవుతుందని ఇస్రాయిల్ ప్రధాని శ్రీమతి గోల్డా మీర్ చెప్పారని, రక్షణ మంత్రి శ్రీ మోషే డయాన్ గూడా ఆమెను బలపరచారని అభిజ్ఞవర్గాలు చెప్పున్నాయి.

ఇరాక్ నిరాకరణ

బీరూట్, అక్టోబరు 22: పశ్చిమాసియా యుద్ధ విరమణకు భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాన్ని ఇరాక్ నేడు తిరస్కరించింది. ఇరాక్ వార్తా సంస్థ ఈ వార్త వెల్లడించింది.

'యుద్ధ విరమణక' గాని, ఇస్రాయిల్‌తో సంప్రదింపులకు గాని ఒక పక్షంగా ఇరాక్ తనను తాను పరిగణించడం లేదని ఒక అధికార ప్రతినిధి చెప్పినట్లు, ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

రష్యా—అమెరికా చర్చలు భారత్‌కు వివరణ

మాస్కో, అక్టోబరు 22: మధ్యప్రాచ్యంలో పోరు నిలుపుదలకు దారితీసిన భద్రతామండలి నిర్ణయంపై సోవియట్—అమెరికా చర్చల ప్రగతిని ఎప్పటి కప్పుడు మాస్కో ద్వారా తెలియ జేయబడిన దేశాలలో భారతదేశం ఒకటిగా వుంది.

భద్రతా మండలిలో సమిష్టి తీర్మానం ప్రతి పాదించాలనే సోవియట్—అమెరికన్ నిర్ణయాన్ని డాక్టరు కిస్సింజరు ఫ్రాన్సు బ్రిటన్, ఆస్ట్రేలియా రాయబారులకు తెలియజేస్తూ వున్నప్పుడే, భారత రాయబారి డాక్టరు కె. ఎస్. షెల్వాంకర్‌ను గత రాత్రి సోవియట్ విదేశ వ్యవహారాల కార్యాలయానికి పిలిపించి, ఆ విషయం తెలియ జేయుడం జరిగింది.

కుటుంబనియంత్రణ: భారతీయ శాస్త్రజ్ఞుని ప్రజ్ఞావిశేషం

బెంగుళూరు, అక్టోబరు 22: మానవునిలో జీవోత్పత్తి ప్రక్రియకు కీలకమైన 'గొనాడో ట్రాపిన్' హార్మోనుపై ప్రస్తుతం జరుగుతున్న పరిశోధన, సంతాన నిరోధానికి సమర్థవంతంగానూ, నిరపాయంగానూ వుండే సాధనాలను కనిపెట్టటానికి తోడ్పడగలదనే ఆశాభావాన్ని భారతీయ వైద్య పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ ప్రొ. సి. యస్. వాహి నేడు ఇక్కడ వ్యక్తం చేశారు.

గొనాడో ట్రోపిన్స్‌కు సంబంధించి రసాయనిక, జీవరోగ నిరోధక శాస్త్రాలలో జరిగిన అభివృద్ధిపై ఆరు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సుకు ఆయన ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

బయో కెమిస్ట్రీ పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న శ్రీ యన్. ఆర్. మూడల్ గొనాడో ట్రోపిన్స్ హార్మోను పనిచేయకుండా చేసే పద్ధతి కనిపెట్టారని 'ఎక్కువ స్థాయి జీవాలలో ఆ పద్ధతి విజయవంత మైనదని శ్రీ వాహి చెప్పారు.

ఈ సదస్సుకు అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో హార్మోను పరిశోధనా కేంద్ర డైరెక్టర్లు ప్రొ. చోహూహోలీ అధ్యక్షతవహించారు, దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వందమంది. విదేశాలనుండి 60 మంది ప్రతి నిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు.

భారత్-నేపాల్‌ల ప్రగాఢ మైత్రి

న్యూఢిల్లీ, అక్టోబరు 22: తన యిటీవలి భారత పర్యటన భారత, నేపాల్ దేశాల మైత్రిని పటిష్ఠం చేసిందన్న దృఢ విశ్వాసాన్ని నేపాల్ రాజు శ్రీ బీరేంద్ర నేడు వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి తో పాటు భారతీయ నాయకులతో స్నేహ పూర్వకమైన చర్చలు జరపటానికి, యీ పర్యటన తనకు అవకాశం కల్పించిందని, ఖట్మాండూ రేడియోలో తన దేశ ప్రజలకు యిచ్చిన ఒక సందేశంలో శ్రీ బీరేంద్ర తెలియజేశారు.

అనంతపురంజిల్లాకు రు 4కోట్ల ప్రపంచబ్యాంకు సహాయం

హైదరాబాద్, అక్టోబరు 22: క్షామ ప్రహార ప్రాంత కార్యక్రమాలకై అనంతపురం జిల్లాకు 5 వ ప్రణాళికలో రు. 4 కోట్లు లభిస్తుందని అధికార ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ సహాయం అందజేస్తున్నది.

ఈ విషయంపై నవంబరు 12—18 తేదీల మధ్య ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు అనంతపురం జిల్లాలో పర్యటించి, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చలు జరుపుతారని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

1970 సం. లో క్షామ ప్రహార ప్రాంత పథకం క్రింద రాయలసీమ జిల్లాలోనూ, మహబూబ్ నగర్ జిల్లాలోనూ ప్రారంభించిన కార్యక్రమం ఈ ఏడు జూలైలో విరమించబడింది. ఈ పథకం క్రింద జూన్ నెలాఖరుకు రు. 825 లక్షలు ఖర్చు చేయబడ్డాయని ఈ ప్రతినిధి చెప్పారు. మరో రు. 2 కోట్ల ఖర్చుతో ఈ ఏడాది ఆఖరు వరకు నిర్వహింపబడవలసివున్న కార్యక్రమాలు కేంద్రం నిధులు కేటాయించక పోవడం వలన ఆగిపోయాయని ఆయన తెల్పారు.

అనంతపురం జిల్లాకు సంబంధించి, ఇదివరలో అమలు జరిగిన కరువు కార్యక్రమాలకు చెల్లించవలసిన బిల్లులు ఇంకా బకాయి పడి వున్నందున, ఇందు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రు. 14 లక్షలు అదనంగా ఇచ్చినట్లు అనంతపురంనుండి అందిన సమాచారంబట్టి తెలుస్తున్నది.

వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు కుంటుపడవు: ప్రధాని

చింటోని (ఉత్తరప్రదేశ్), అక్టోబరు 22: దేశంలోని వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి ప్రణాళికలను తగ్గించవద్దని, ప్రణాళికా సంఘానికి ఉత్తరువులు జారీ చేయబడ్డాయని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి వెల్లడించారు. అదేవిధంగా హరిజనులు, ఆదివాసుల సాంఘిక, ఆర్థికాభివృద్ధికి సంకల్పించబడిన కార్యక్రమాలను గూడా తగ్గించవద్దని ప్రణాళికా సంఘాన్ని కోరటమైందని యిక్కడ బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి తెలియజేశారు. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో యీ విధమైన అభివృద్ధి కార్యక్రమాలను తగ్గించరాదని ప్రణాళికాసంఘాన్ని ఆదేశించటమైందని ఆమె చెప్పారు.

బహిరంగ సమావేశానికి వచ్చేముందు ప్రధానమంత్రి కొత్త రైలు మార్గం నిర్మాణపు పనికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ రైలుమార్గం ఉత్తర బీహార్‌ను తూర్పు ఉత్తరప్రదేశ్‌తో కలుపుతుంది.

హరిజనులు, ఆదివాసుల భవిష్యత్తు ఉజ్జ్వలంగా వుండగలదనటంలో తన కెంత మాత్రం సందేహంలేదని శ్రీమతి గాంధి అన్నారు.

వివిధ అభివృద్ధి పథకాలను కొన్ని రాజకీయ పక్షాలు ప్రతిఘటిస్తాయని చెపుతూ వాటి నినాదాలు, ప్రతిఘటన చూచి ప్రజలు తప్పుదారి తొక్కరాదని ఆమె సలహా యిచ్చారు.

దేశంలో అభివృద్ధి కార్యకలాపాలను ఎట్టి ప్రతిఘటనగాని, అడ్డగించటానికి అనుమతించేది లేదన్నారు.

భారతదేశం తన లక్ష్యాలను సాధించటంలో ఏ శక్తీ అవరోధం కల్పించజాలదని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.



24—10—73 రాత్రి 9—30 గంటలకు వివిధభారతిలో హీరో కృష్ణ గారి వ్యాఖ్యానంతో "పసిహృదయాలు" ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి!

త్వరపడండి ! రెండు రోజులే గలవు !







అశ్రద్ధకు సావకాశం ఇవ్వని మనిషి కథ!



హిందుస్థాన్ బ్రౌన్ బొవెరీ మోటరు— వ్యవసాయపు పనికి అత్యంత విశ్వసనీయమైన మోటరు. విస్తృతమైన వోల్టేజీ మార్పులకోసం ప్రత్యేకంగా డిజైను చేయబడినది.

అధీకృత స్టాకిస్టులు :

కోయంబత్తూరు : పెట్టూరు బియర్డ్ షెల్ లిమిటెడ్, 6-250, తడచి రోడ్.

S/VT-311-TL

వెలువడింది!

చలనచిత్ర

(సచిత్ర సినిమా పక్షపత్రిక)

ఒక కొత్తతార వెలసింది

తెలుగునాట ఆఫ్ సెట్ పై రూపుదిద్దుకున్న తొలి సినీ పత్రిక

పంచరంగులలో వ్యాపార ప్రకటనలు చేయగోరువారికి **అపూర్వ అవకాశం**

మీ ఇంటిల్లిపాదికి వినోదం, విజ్ఞానం ఆహ్లాదం - చేకూర్చే **ఉత్తమ సాధనం ఇదే!**



వర్ణ చిత్రాలతో 72 పేజీలు

వెల: రూపాయి

వాసిరెడ్డి సీతాదేవి సీరియల్ **రాబందులూ-రామచిలుకలు** వచ్చే సంచికలో ప్రారంభం

పాఠకుల ప్రశ్నలకు "రక్తకన్నీరు" **నాగభూషణం** జవాబులు



ఇది ఉషః శ్రీప్రింటర్స్ ప్రచురణ

Kandamuri

వివరాలకు: మేనేజరు చలనచిత్ర P.B.NO. 4 విజయవాడ 520002.



సర్కారు జిల్లాలకు పంపిణీదార్లు: శ్రీ విజయలక్ష్మీ కంబైన్స్, కాకినాడ. సీడెడ్: ఆనంద్ ఇంటర్ ప్రైజెస్, కర్నూలు. నైజాం: సౌజన్య చిత్ర, హైదరాబాద్. తూర్పుగోదావరి జిల్లాలకు పంపిణీదార్లు: శ్రీ విజయలక్ష్మీ పిక్చర్స్, కాకినాడ.